بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ

సంపుటి 1

సంచిక 10

వార్షిక చందా 300/-రూ॥

వార పత్రిక

# బదర్

ఖాదియాన్

The Weekly BADAR Qadian TELUGU

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

www.akhbarbadarqadian.in

03 షభాన్ 1437 హి.ఖ, 12 హిజ్రత్ 1395 హి.శ, 12 మే 2016

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మువినీన్ అయ్యదహు తాలా బినస్రిహిల్ అజీజ్ అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్‌హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారాము అందించుగాక! *(ఆమీన్)*

**విఛారకరమైన విషయం ఏమిటనగా, మా వ్యతిరేకులు మౌల్వీలుగా, విద్యా వేత్తలుగా భావించబడుచున్నను ఇలాంటివారి చేష్టలకు ఆనంద పడిపోవుదురు. వాస్తవానికి వీరందరు ఏదో ఒక కారణంతో నా పేరు ప్రతిష్ఠలకు తలవంపులు చేకూర్చవలెననే అన్వేషణలోనే ఎల్లప్పుడు వేచి ఉండువారే. కాని దురదృష్ఠం ఏమనగా వారి లక్ష్యంలో ఎల్లప్పుడు వారు అపజయాన్నే చవిచూస్తున్నారు.**

## ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

దేవుని ప్రవక్తలను విశ్వసించడమే ఏకేశ్వరత్వంను విశ్వసించుటకు మూల కారణమగును, ఆ రెండింటి అనుబంధాలు ఒకదానితో మరొకటి విడదీయరానివి. ఏ వ్యక్తి అయితే ప్రవక్తను అనుసరించకుండానే దైవత్వంను పొందినట్లు వాగ్దానం చేయునో అతని వద్ద మూలుగు లేని కేవలం ఎండిపోయిన ఒక ఎముక మాత్రమే ఉన్నదన వచ్చును. మరియు అతని చేతులలో వెలుగులు జిమ్మని దీపం మాత్రమే ఉన్నదన వచ్చును. ఇదియేగాకుండా ఒకవ్యక్తి దేవుడు ఒక్కడే అని, అతనికి సాటి ఎవ్వరు లేరని విశ్వసించి, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించకున్నను విముక్తి లభించునని ఆలోచించినచో, అటువంటి వ్యక్తి హృదయం చలణం లేనిదని, అంధకారంతో నిండినదని, అతనికి దైవత్వంను గూర్చి ఒక్క అక్షరం ముక్క కూడ తెలియదని అర్థం చేసుకోవలెను..... ఎవరైతే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించకున్నను కేవలం దేవుని ఏకత్వంను స్వీకరించినచో అతడు విముక్తి పొందుననే నమ్మకం కల్గినయుందురో వాస్తవానికి వారందరు అంతర్గంతగా మతభ్రష్ఠులే, వాస్తవానికి వారందరు ఇస్లాం యొక్క శత్రువులే, వారు తమ భ్రష్ఠత్వం కొరకు ఒక మార్గమును అన్వేషించు కొనుచున్నారు, ఇలాంటి వారిని ప్రోత్సహించడం ఏ ధర్మకర్తకు తగదు, విఛారకరమైన విషయం ఏమిటనగా, మా వ్యతిరేకులు మౌల్వీలుగా, విద్యా వేత్తలుగా భావించబడుచున్నను ఇలాంటి వారి చేష్టలకు ఆనంద పడిపోవుదురు. వాస్తవానికి వీరందరు ఏదో ఒక కారణంతో నా పేరు ప్రతిష్ఠలకు తలవంపులు చేకూర్చవలెననే అన్వేషణలోనే ఎల్లప్పుడు వేచి ఉండువారే. కాని దురదృష్ఠం ఏమనగా వారి లక్ష్యంలో ఎల్లప్పుడు వారు అపజయాన్నే చవిచూస్తున్నారు. ముందుగా వీరు నాపై మత బావ్యాత్వము ఫత్వాను తయారు చేయించిరి. సుమారు రెండు వందల మౌల్వీలు దానిపై సంతకాలు చేసి నన్ను మతభ్రష్ఠునిగా తీర్మానించిరి. అంతేగాకా అందులోని వారిలో కొందరు ఏకంగా మతభ్రష్ఠత్వంలో వీరు యూదులను, క్రైస్తవులను మించినవారని కూడ ఫత్వాలు జారి చేసిరి. అంతేగాకుండా వీరిని ముసల్మానుల స్మశాన వాటికలో ఖననం చేయనీయ కూడదని కూడ ఫత్వాలు జారి చేసిరి. వారికి సలాములు చేయరాదు, వారితో చేతులు కలుపరాదు. వారి వెనుక నమాజ్ సల్పినచో అది నమాజ్‌గా భావించబడదు, పైగా నమాజ్ చదువువారు కూడ మతభ్రష్ఠులగుదురు. వీరు మత భ్రష్ఠులైనందున వీరిని మస్జిద్‌లో ప్రవేశించుటకు అనుమతించ కూడదు. మస్జిద్‌లు వారి వలన మలినమవును. ఒకవేళ ప్రవేశించినచో మస్జిద్‌లను కడుగవలెను. వారి సంపదను దోచుకోవడం సమంజసమే, వీరు హత్య చేయబడుటకు కూడ అర్హులే, ఎందుకనగా వీరు రక్తం ప్రవహింపజేయు మహ్ది ఆగమనంను తిరస్కరించుచున్నారు, మరియు జిహాద్‌ను వ్యతిరేకించుచున్నారు, కాని వీరి ఈ ఫత్వాలన్ని జారి చేయబడి నప్పటికి వీరు మమ్ములను ఏమి చేయగల్గినారు, ఏ రోజున వీరు ఈ ఫత్వలను ప్రచురించి దేశంలో పంచిపెట్టినారో ఆ నాటికి నాచేతిలో పది మంది కూడ బైఅత్ చేయలేదు. కాని నేడు అల్లాహ్ అనుగ్రహంతో మూడు లక్షలకు పైగా బైఅత్ చేసినవారు ఉన్నారు. అంతేగాకా సత్యప్రియులు చాలా ఉత్సాహంతో ఈ జమాఅత్‌లో చేరుతున్నారు. విశ్వాసులకు భిన్నంగా అవిశ్వాసులకు దేవుడు ఈ విధముగానే సహాయంను అందించునా? అన్నింటిని మించి నేను ఇరవై కోట్ల ముసల్మానులను మతభ్రష్ఠులుగా నిర్ణయించినట్లు నాపై నిందలు మోపుచున్నారు, ఇంతకన్న పెద్ద అసత్యం మరొకటి గలదా? వాస్తవానికి మేము మతభ్రష్ఠత్వపు ఫత్వాలు జారియే చేయము. స్వయంగా వారి మౌల్వీలే మాకు వ్యతిరేకంగా ఫత్వాలు జారి చేసి పంజాబ్ మరియు భారతదేశ మంతయు వీరు మతభ్రష్ఠులని ఒక పీడనాన్ని సృష్ఠించిరి. ఆ ఫత్వాల వలన కొందరు మూర్ఖులు మాపట్ల తీవ్ర వ్యతిరేకతకు గురిఅయి మాతో సరిగా మాట్లాడడమే పాపంగా భావించి మాట్లాడడంను వదిలేసారు. ఏ మౌల్వీ అయిన లేదా ఏ వ్యతిరేకి అయిన లేదా మిద్దలపై ఆసీనులైన వారిలో ఎవరైన ఒక్కరు మేము ముందుగానే వారిని మతభ్రష్ఠులై నారని ఫత్వా జారిచేసినట్లు నిరూపించగలరా? ఒకవేళ ఎవరి వద్దనైన మేము మా వ్యతరేకుల కన్న ముందుగా వారిని మతభ్రష్ఠులని ఫత్వా జరిచేసినట్లు ఒక కాగితమైన, ఒక ప్రకటణ అయినా, ఒక సంచికైన ఉన్నచో వాటిని చూపించగలరు. అలా కానిచో స్వయంగా మీరే ఆలోచించండి, మత భ్రష్ఠులమని మీరే ప్రకటించి ఆపై మేమే ముసల్మానులను మతభ్రష్ఠులైనారని ప్రకటించినట్లు మాపై నిందమోపడం ఎంతవరకు సమంజసం అగును. ఈ అన్యాయము, అసత్యము, వాస్తవానికి సుదూరపు నిందలు అన్ని కలపి మమ్ము ఎంతటి హృదయ ఆవేధనకు గురి చేయుచున్నానో వివేకవంతులు ఒక్కసారైన ఆలోచించలేరా? మరల వారు వారి ఫత్వాల వలన మమ్ములను మతభ్రష్ఠులుగా ప్రకటించి, ఆపై ఏవ్యక్తి అయితే ఒక ముసల్మానుడిని కాపిర్ అని నిర్ధారించునో వాస్తవానికి అవిశ్వాసం తిరిగి నిర్ధారించిన వారిపైనే పడుతుందనే విషయంపై కూడ విశ్వాసాన్ని కల్గియున్నప్పుడు వారి విశ్వాసం ప్రకారమే వారిని మేము కాఫిర్‌లని ప్రకటించే నైతిక హక్కు కూడ మాకు లేదా?

మొత్తానికి వారందరు కొన్ని రోజుల వరకు మేము కాఫిర్‌ల మనే అసత్యము తో వారి హృదయాలను సంతోషపర్చుకున్నారు. కాని వారి ఆ సంతోషం కొన్ని రోజులకే దూరమవడంతో, మరియు అల్లాహ్ తాలా అనుగ్రహంతో భారతదేశం మంతట మా జమాఅత్ వృద్ధి చెందుతు వ్యాపించడంతో దిక్కు తోచని స్థితిలో వారు మరో రకమైన పన్నాగాలను అన్వేషించడం ప్రారంభించారు.

అనాడు ఆ రోజులలోనే నా భవిష్యవాణి ప్రకారంగా ఎవరో ఒక వ్యక్తి ఆర్యాసమాజంకు చెందిన పండిత్ లేఖరాంను నిర్ధేశిత సమయంలోపే హత మార్చినప్పుడు ఏ మౌల్వీకి కూడ నా భవిష్యవాణి పూర్తి అయినదనే, ఇస్లాం స్వఛ్చత బహిర్గతమైనదనే ఆలోచనయే రాలేదు. అది కాకుండా వారు భవిష్యవాణి చేసిన వారిని ప్రభుత్వం ఎందుకు అదుపులోనికి తీసుకోవడం లేదని పదే పదే ప్రభుత్వానికి సూచనలు పంపేవారు. అయినను వారి ఆ కోరిక తీరకుండానే నీరు గారిపోయినది. అలా కొన్ని రోజులు గడిచిన పిమ్మట మరల డాక్టర్ ఫాదిరి మార్టిన్ క్లర్క్ నాపై ఒక హత్యా నేరంను ఆరోపించడం జరిగినది, దీనితో మన వ్యతిరేకులకు ఎంతటి ఆనందం చేకూరినదనగా వారు వారి ఆనందంను దాచుకోలేకపోయారు, మరి కొందరు మస్జిద్‌లలో ఏకంగా సాష్టాంగములు చేయుచు నాకు ఉరి శిక్ష లేదా దానికి సమానమైన శిక్షను విధించాలని దు:ఆలు చేయసాగిరి. ఈ కోరికతో వారు ఎంతగా సాష్టాంగములు చేసినారనగా ఆ సాష్టాంగములతో వారి ముక్కులే అరిగిపోయినవి. కాని చివరికి ఏమి జరిగినది! నేను ముందే ప్రకటంచినట్లు అల్లాహ్ తాలా తన వాగ్దానం ప్రకారం ఆ అసత్యకేసుల నుండి నన్ను చాలా గౌరవంగా విముక్తిడిని చేసెను. అంతేగాకా ఆ క్రైస్తవులపైన పరువునష్ఠ పరిహారం కోసం తిరిగి అభియోగం వేయుటకు కూడ అనుమతి లభించినది. చివరికి ఫలితం ఏమైనది? వారి అసత్య సంతోషాలలో కూడ మన వ్యతిరేక మౌల్వీలు, వారి అనుచరులు అందరు అపజయంనే చవి చూచిరి.

( హఖీఖతుల్ వహి, రుహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 122-125)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం :-**

## దుఆల ఆమోద రూపంలో దైవ ఉనికి

¤ ¤ ¤ ¤

(అల్ బఖరహ్ :187) అనువాదము: నన్ను గూర్చి నా దాసులు నిన్ను ప్రశ్నించునప్పుడు నిశ్చయముగా నేను సమీపముననే వుందును. నన్ను పిలుచుచు ప్రార్థించు వాని ప్రార్థనకు నేను సమాధానమిత్తును. కనుక వారు సన్మార్గమునవలంభించుటకు సావధానులై నా ఆదేశమును వినవలయును. నా యందు విశ్వాసముంచవలయును.

---

తన ఉనికికి శక్తితో సత్య నిదర్శనమిచ్చును. ఆ అదృశ్య దర్శనమిదే.

---

నేను తప్పక చేయుదునని ఏ విషయమును అనునో ఆ విషయము తప్పక జరుగును. ఇదే దైవ ఉనికి.

గౌ॥ సభాధ్యక్షులు! గౌ॥ శ్రోతలారా! "దుఆల ఆమోద రూపంలో దైవ ఉనికి" నా ఉపన్యాస శీర్షిక.

తన ఉనికిలో సంపూర్ణమే కాక, ప్రశంసించదగ్గ, సజీవ, సాటి లేని దేవుని ముఖమును చూపుట ప్రపంచముపై పవిత్ర ఖుర్ఆన్ గొప్ప ఉపకారము. ఆ సత్యమైన దేవుడు తన ముఖమును సంపూర్ణ వైభవము, సౌందర్యమును ప్రత్యక్షపరచుటకు ప్రవక్తల నాయకులు, హజ్రత్ ఖాతమున్నబియ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రపంచములో పంపెను. వారు దైవ లక్షణముల సంపూర్ణ మెరుపు, అందమును తమ ఉనికి దర్పణములో కేంద్రీకరించి ప్రపంచమంతటా వ్యాపింపజేసిరి. ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవ లక్షణముల పరిపూర్ణ చిత్రముగా యుండిరని వారి అనుచరులు నిర్మొహమాటంగా అగీకరించిరి.

గౌ॥ శ్రో॥ ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము ఇమామ్ మహ్దీ, మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను నమ్మే, గుర్తించే అనుగ్రహము కల్పించుట మన అహ్మదీయులపై అల్లాహ్ తఆలా ఉపకారము. భవిష్యవాణి మేరకు వారి సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ ప్రతిరూపము. వారు కూడ దైవ లక్షణములను తమ యజమాని, విధేయతార్హులు సయ్యద్నా ముహమ్మద్ అరబి సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ అనుసరణలో పూర్తిగా తమ ఉనికిలో ఇమిడించుకొనిరి. ప్రపంచానికి దాని ప్రభావములను కూడ చూపెను. దుఆల ఆమోదము పేరున దైవ ఉనికి సాక్ష్యము గురించి ఇతరుల విషయము అటుంచినచో స్వయముగా ముస్లిములనబడే విద్యావంతులు కూడ ఆధునిక విద్య తళుకు బెళుకుతో ప్రభావితమై దుఆ ఆమోదముల పేరున అల్లాహ్ తఆలా గొప్ప ప్రభావితములను తిరస్కరించిరి. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గొప్ప ఉపకారము ప్రపంచముపై కూడ యున్నది. దైవ ఉనికి సజీవ సాక్ష్యము పేరున ప్రపంచానికి దుఆల ఆమోద తత్వము నేర్పిరి. అలీ ఘడ్ ముస్లిం విశ్వవిద్యాలయ వ్యవస్థాపకులు సయ్యద్ అహ్మద్ గారు ఐరోపా నాస్తిక తత్వజ్ఞానులతో ప్రభావితమై దుఆ ఆమోద వాస్తవికత అర్థములు, భావలమును తిరస్కరించిరి. వారినుద్దేశించి దుఆ తత్వజ్ఞానమును ఇట్లు వివరించిరి.

"దుఆ వాస్తవమేమనగా ఇదొక సత్పురుషుడు, అతని పోషకునిలో ఒక ఆకర్షణీయ బంధము. అనగా మొదట కరుణ దాసున్ని తన వైపు ఆకర్షించును. అనంతరం దాసుని సత్య ప్రయత్నముల ఆకర్షణముల వలన అల్లాహ్ తఆలా అతనికి దగ్గరగును. దుఆ స్థితిలో ఆ బంధము ఒక ప్రత్యేక స్థానమునకు చేరుకొని తన ప్రత్యేక విచిత్రములను కలిగించుకొనును. ఎప్పుడైనా దాసుడు క్లిష్ట స్థితిలో పడినప్పుడు దేవుని వైపు పూర్తి నమ్మకము, పూర్తి ఆశ, పూర్తి ప్రేమ, పూర్తి విశ్వసనీయత, పూర్తి ధైర్యముతో మోకరిల్లును. ఎంతో ఉత్తమ దశలో జాగరూకుడై నిర్లక్ష్య ముసుగులను తొలగించుకుంటూ విశ్వసనీయత మైదానములలో చాలా ముందుకు వచ్చును. ముందట దైవ ఆస్థానము యున్నట్లు చూడును. అతనికి ఎవరు భాగస్వాములు లేరు. అప్పుడు అతని ఆత్మ అతనిపై తల వంచును. అతనిలో పెట్టబడిన ఆకర్షణీయ శక్తి దైవ ఉపకారములను తన వైపు ఆకర్షించును. ఆ దుఆ ప్రభావము బాహ్యా కారణములపై వేయును. ఈ ఉద్దేశము పూర్తి అగుటకు అనివార్యమైన కారణములన్నియు ఏర్పడును." (బరకాతుద్దుఆ)

ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆల ఆమోద మహిమ గురించి వారిట్లు ఉపదేశించిరి.

"అరేబియా ఎడారుల్లో ఒక విచిత్ర సంఘటన జరిగింది. వందల, వేల సంఖ్యలో మృతులు తిరిగి కొన్ని రోజులలోనే పునర్జీవితులైనారు. తరతరాల నుంచి అవినీతి పరులైన వారికి దివ్యమైన రూపం లభించింది. అంధులు తిరిగి చూడగలిగినారు. మూగవారి నాలుకల నుంచి దైవజ్ఞానం వెలువడింది. ప్రపంచంలో ఇలాంటి విప్లవాన్ని ఇంత వరకు ఏ కన్నూ చూడలేదు. ఏ చెవి వినలేదు. ఈ విచిత్రం మీకు తెలుసునా? ఇదంతా కటిక చీకటిలో ఒకడు చేసిన ప్రార్థనల వల్ల జరిగింది. అతడు సంపూర్ణముగా దేవుని ధ్యానంలో నిమగ్నుడై ప్రపంచంలో ఒక మహా విప్లవాన్ని తెచ్చి, ఒక నిరక్షరుడు, నిస్సహాయుడు అయిన వ్యక్తికి ఈ అద్భుత చర్య అసాధ్యమైనను అతడు దీన్ని సాధించినాడు. --- (ఓ అల్లాహ్! అతనికి శాంతిని, ఆశీస్సులు ప్రసాదించు, వారి సంతానమును అనుగ్రహించు.) దుఆల ప్రభావ నీరు, నిప్పు ప్రభావము కంటే అధికమని నేను స్వంత అనుభవముతో చెప్పుచున్నాను. స్వభావ పరంపరలో దుఆ కంటే గొప్ప ప్రభావము మరొక దానిలో లేదు."

(బరకాతుద్దుఆ)

గౌ॥ శ్రో॥ నేను నా ఉపన్యాస ఆరంభములో చదివిన సూక్తిలో దుఆల ఆమోద సూచనతో అల్లాహ్ తఆలా తన ఉనికి సాక్ష్యమును ఇచ్చెను. పవిత్ర ఖుర్ఆన్ కూడ సందేశహరుల దుఆల ఆమోద సంకేతములతో నిండియున్నది. ఈ పరంపర హజ్రత్ ఆదమ్ అలైహిస్సలాం నుండి ప్రారంభమై సయ్యద్నా హజ్రత్ రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వరకు కొనసాగినది.

హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలాంను అల్లాహ్ తఆలా --- (నేను నిన్ను ఇమామ్ చేయుచున్నాను) అని అన్నప్పుడు --- (నా సంతానములో నుండి కూడ) అనిరి. అల్లాహ్ తఆలా ---(నా వాగ్దానము క్రూరులకు లభించదని) అనెను. అల్లాహ్ తఆలా వారి దుఆలను ఎంత గొప్పగా పూర్తి చేసెననగా వారి సంతానములో వరుసగా సందేశహరుల పరంపరను కొనసాగించెను. తుదకు వారి దుఆల ఫలిత రూపంలో అల్లాహ్ తఆలా మహా గొప్ప సందేశహరుడు సయ్యద్నా హజ్రత్ ఖాతముల్ అన్బియాను --- నకు ప్రతీకగా చేసి పంపెను. దురూద్ షరీఫ్ అను కానుక వారు సమాజానికి ఇచ్చిరి. ఈ దురూద్‌లో ప్రస్తావించిన దుఆ శుభముతో అల్లాహ్ తఆలా ఈ కాలములో వారి నిజమైన ప్రేమికుడు సయ్యద్నా హజ్రత్ మహ్దీ అలైహిస్సలాం, ప్రళయ దినము వరకు కొనసాగు వారి ఖలీఫాల పరంపరను కొనసాగించెను. వారి ద్వారా ప్రపంచములో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రచారము, ప్రచురణ కార్యము కఠిన వ్యతిరేకత ఎదురైనను ప్రపంచ నలుమూలలో వ్యాపించుచున్నది. అల్లాహ్ తఆలా తన అవతారులకు, మిత్రులకు వ్యతిరేకులకు విరుద్ధముగా ఎల్లప్పుడు దుఆల ద్వారనే ఆమోదము తెలుపుచు విజయమందించుతాడు. వ్యతిరేకులు ఎల్లప్పుడు విఫలం, అసఫలమగుదురు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆ ఆమోదము గురించి ఇట్లనిరి.

"దైవ దాసుల స్వీకరణను గుర్తించుటకు దుఆ ఆమోదము ఒక గొప్ప సంకేతమని గుర్తుండవలెను. దుఆ ఆమోదమును మించి మరొక సంకేతము లేదు. దేవుని ఆస్థానములో ఒక దాసునికి గౌరవము, మర్యాద గలదను సాక్ష్యము దుఆ ఆమోదముతోనే నిరూపితమగును. దుఆల ఆమోదము ప్రతి చోట అనివార్యము కాదు. ఎప్పుడో ఒకసారి వైభవోపేతుడైన దేవుడు తన ఇష్టమును కూడ కొనసాగించును. కాని ఆమోదిత గౌరవనీయుల ఒక సంకేతమేమనగా ఇతరుల కంటే అధికముగా వారి దుఆలు ఆమోదించబడును విషయములో సందేహము లేదు. దుఆల ఆమోద విషయములో ఎవరు వారిని ఎదురించలేరు."

(హఖీఖతుల్ వహీ - రూహాని ఖజాయిన్ సంపుటి 22 పుట 334)

గౌ॥ శ్రో॥ దుఆ ఆమోదము గురించి కొన్ని విశ్వాస భరిత సంఘటనలను నేనిప్పుడు ప్రస్తావింతును. వీటి ద్వారా సజీవ, సర్వమునకు కారకుడైన అల్లాహ్ తఆలా ఉనికి తెలియును.

గౌ॥ శ్రో॥ అల్లాహ్ తఆలా తన అవతారుల, ప్రవక్తల దుఆలను తరచుగా ఆమోదించునను విషయము విధితమే. అందరి కంటే ఎక్కువ మన యజమాని సయ్యద్నా రసూలె పాక్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఈ సత్కారము గలదు. కనుక పలు ప్రత్యేక సంఘటనలను ప్రస్తావింతును.

"బదర్ యుద్ధములో ముస్లిముల సంఖ్య 313. వారు నిరాయుధులు. కాని అవిశ్వాసుల సైన్య సంఖ్య వెయ్యి యుండెను. వారు పూర్తిగా ఆయుధములతో సన్నద్ధమైయుండిరి. ఈ అంతరమును చూచి బాహ్యా రూపంలో కూడ ముస్లిములు విజయులగుదురని నమ్మలేము.

(8 వ పేజిలో చదువుము)

# జుమా ప్రసంగము

మన కార్యములు, మన కర్మలు, మన నిర్ణయములు ఖుర్ఆన్, హదీస్ ప్రకారము యున్నవా లేవా అని పరీక్షించుకోవలెనని, ఒకవేళ ఏదేని విషయములో మానవుడు ఆలోచించిన కూడ ఖుర్ఆన్, హదీస్‌తో వివరణ లభించనిచో ఆయా పనులను ఎలా నిర్వహించవలెనో ఆ విధానమును తెలుపుతూ ఒక సారి హ॥జ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. ఇందుకు గడిచిన పూర్వ విద్యావంతుల వాక్యములు, నిర్ణయములను అవలంభించవలెను.

ఇక్కడ మరో విషయము స్పష్టము చేయదలచినదేమనగా సున్నత్‌నకు హదీస్‌పై ఆధిక్యత గలదని హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తెలిపిరి. సున్నత్ ప్రకారము రుజువైన విషయములను తప్పక ఆచరించవలసినదే. అనంతరం హదీస్ ప్రకారం ఆచరించవలెను. ఆం॥హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసి చూపిన కార్యమును తరువాత సహాబాలు (అనుచరులు) నేర్చుకొనిరి, తరువాత సహాబాల నుండి తాబయీన్‌లు (అనుచరుల అనుచరులు) నేర్చుకొనిరి, తాబయీన్ నుండి తబతాబయీన్ (అనుచరుల తరువాతి తరం) నేర్చుకొనిరి. ఆ తరువాత ఈ విధానము సమాజములో కొనసాగినది, దీనినే సున్నత్ (సాంప్రదాయం) అందురు.

హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై చేయు మరో ఆరోపణ ఏమనగా వారొచ్చి ఒక జమాఅత్ స్థాపించి అశాంతిని సృష్టించిరి, వారి వాక్యము ప్రకారము ముస్లిములలో 73వ వర్గమును ఏర్పాటు చేసిరి. విభేదమును దూరము చేయవలసిన తరుణంలో తిరిగి క్రొత్త వర్గమును ఏర్పాటు చేసిరి.ఇలా ఒక నూతన వర్గమును సృష్టించి చాలా భేదభావాలను ఏర్పర్చిరి. సందేశహరుల అవతరణ సమయంలో ఇటువంటి మాటలు తలెత్తునను విషయమును గుర్తుంచుకోవలెను. ఆం॥హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఇవే ఆరోపణలు చేయబడినవి. సోదరున్ని సోదరునితో దూరము చేసిరి, మాలో పరస్పరము ఎడబాటు, వర్గములు, శత్రుత్వములను సృష్టించిరి. వాస్తవానికి పీడన స్థితి వారిలో పూర్వము నుండే యుండెను.

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హ॥జ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 08 ఏప్రిల్ 2016 ( 08 షహాదత్ 1395 హి.షి) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

మన కార్యములు, మన కర్మలు, మన నిర్ణయములు ఖుర్ఆన్, హదీస్ ప్రకారము యున్నవా లేవా అని పరీక్షించుకోవలెనని, ఒకవేళ ఏదేని విషయములో మానవుడు ఆలోచించిన కూడ ఖుర్ఆన్, హదీస్‌తో వివరణ లభించనిచో ఆయా పనులను ఎలా నిర్వహించవలెనో ఆ విధానమును తెలుపుతూ ఒక సారి హ॥జ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. ఇందుకు గడిచిన పూర్వ విద్యావంతుల వాక్యములు, నిర్ణయములను అవలంభించవలెను. ఈ విషయములో ఇంకను వారిట్లనిరి, మేము మా సమస్యల గూర్చి నిర్ణయములు ఎలా తీసుకోవలెను, ఎక్కడి నుండి మార్గదర్శనము పొందవలెనని ఒక సారి హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను అడగగా వారిట్లనిరి. మా పద్ధతి ఏమనగా అన్నిటికంటే ముందు పవిత్ర ఖుర్ఆన్ ప్రకారము నిర్ణయము తీసుకోవలెను, ఖుర్ఆన్‌లో ఏదేని విషయము లభించనప్పుడు దానిని హదీసులో అన్వేషించవలెను. హదీసులో కూడ ఏదేని విషయము లభించనప్పుడు సమాజవేత్తల వివరణ ప్రకారము నిర్ణయము తీసుకోవలెను. లేదా సమాజంలో ఇవ్వబడిన నిదర్శనముల, చేసిన తీర్మానముల ప్రకారము నిర్ణయము తీసుకోవలెను.

ఇక్కడ మరో విషయము స్పష్టము చేయదలచినదేమనగా సున్నత్‌నకు హదీస్‌పై ఆధిక్యత గలదని హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తెలిపిరి. సున్నత్ ప్రకారము రుజువైన విషయములను తప్పక ఆచరించవలసినదే. అనంతరం హదీస్ ప్రకారం ఆచరించవలెను. ఆం॥హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసి చూపిన కార్యమును తరువాత సహాబాలు (అనుచరులు) నేర్చుకొనిరి, తరువాత సహాబాల నుండి తాబయీన్‌లు (అనుచరుల అనుచరులు) నేర్చుకొనిరి, తాబయీన్ నుండి తబతాబయీన్ (అనుచరుల తరువాతి తరం) నేర్చుకొనిరి. ఆ తరువాత ఈ విధానము సమాజములో కొనసాగినది, దీనినే సున్నత్ (సాంప్రదాయం) అందురు.

హ॥జ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) మనము అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త అనుమతించిన పనులనే చేయవలెనని, మన జీవితములను సమీక్షించుకోవలెనని తెల్పిరి.

కొందరికి కొన్ని సార్లు సత్కార్యములు చేయు ఆలోచనలు అధికమవును. అందుకై వాటిని ఆచరించుటలో వాటి హద్దులను దాటి ప్రవర్తించిటకు ప్రయత్నించెదరు. మరి కొన్ని సందర్భాలలో తమ ప్రాణాలను కూడ సంకటములో పడవేయుదురు. లేదా తమపై దౌర్జన్యము చేసుకొందురు. కొందరు కాకుండ అధికులు అల్లాహ్, అతని ప్రవక్త ఆదేశములను చిన్నచూపు చూచెదరు. వాటిని ఆచరించుటకు కనబర్చవలసినంత శ్రద్ధను కనబర్చరు. ఈ రెండు రకాల ప్రజలలో కొందరు మితిమీరగా మరికొందరు పూర్తిగా వెనుకడుగు వేయుదురు. ఇలా అల్లాహ్ అతని ప్రవక్త ఆదేశములను దాటి పోవుదురు.

సత్కార్యములలో ముందడుగు వేయు వారి ఉదాహరణలు కూడ గలవు. ఒక స్త్రీ ఉదాహరణ వారిచ్చిరి. అక్రమ పద్ధతిలో ఒక సత్కార్యము చేయదలచిన ఒక స్త్రీ ఉదాహరణను ఇచట వారిచ్చిరి. వాస్తవానికి అది పుణ్యము కాదు. ఎందుకనగా దేవుడు అతని ప్రవక్త అందుకు అనుమతించలేదు. తమ స్వప్నములకు అధిక ప్రాధాన్యతనిచ్చేవారి కొరకు కూడ నేను ప్రస్తావించే సంఘటనలో గుణపాఠము గలదు. వారి స్వప్నములన్నియు సత్యవంతమైనవిగా, అర్థవంతమైనవిగా చెప్పుకునే స్థాయి వారికి లేదు.

హ॥జ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ఖాదియాన్‌కు చెందిన ఒక పూర్వపు మహిళ ఈరోజు మా వద్దకు వచ్చినది. ఆమె మేదస్సు బలహీనమైనది. ఒకవేళ నీవు క్రమం తప్పకుండా 6 మాసాలు ఉపవాసములున్నచో ఖలీఫతుల్ మసీహ్‌కి స్వస్థత కలుగునని హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నాతో చెప్పినట్లు నేను స్వప్నమును చూచితినని ఆమే చెప్పసాగెను. (హ॥జ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఆరంభంలో గల అనారోగ్యము గురించి) మరల ఆ మహిళ ఇట్లనెను, నేను ఏ పండితున్ని ప్రశ్నించిన వారు 6 మాసములు క్రమంతప్పకుండ ఉపవాసములు ఉండుట సబబే అని తెల్పిరి, కాని మియాం బషీర్ అహ్మద్ గారు కేవలం గురువారం, సోమవారం మాత్రమే ఉపవాసములు ఉండగలవని సూచించిరి. ఇంతలోనే మరల హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నా స్వప్నంలో కనిపించి నేను క్రమం తప్పకుండ 6 మాసాలు ఉపవాసాలు ఉండమని సూచించితిని, నీవు ఎందుకు ఉపవాసములు ఉండడం లేదని మందలించిరని తెలిపెను. అందుకు హ॥జ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఆమెతో ఇట్లనిరి. నీ స్వప్నము హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ (అ) దైవవాణుల కంటే గొప్పది కాదు. హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తమ దైవవాణీల గురించి ఇట్లనిరి. ఏదేని నా దైవవాణి

ఖుర్ఆన్, సున్నత్‌నకు విరుద్ధముగా యున్నచో నేను దానిని నంజు వలె పారవేయుదును. (స్వరము నుండి శుభ్రము చేసి పారవేయుదును.) హ్రజత్ మసీహ్ మౌవూద్ (అ) తమ దైవవాణిని పవిత్ర ఖుర్ఆన్, సున్నత్‌నకు ఇంత అనుకూలంగా చేసినప్పుడు మనము కూడ తమ స్వప్నమును వారి ఆదేశముల కనుగుణంగా చేయవలెను. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తమ సమాజీకులకు క్రమతప్పకుండా, చాలా కాలం వరకు ఉపవాసములు ఉండుటను ఖండించినట్లు నిరూపితమైనప్పుడుఒకవేళ మన స్వప్నములు అందుకు భిన్నంగా వచ్చినచో వాటిని మనము షైతాన్ స్వప్నములుగా భావించవలెను. వాటిని దైవ స్వప్నములుగా భావించకూడదు. (హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం యే స్వప్నములలో కనింపించి చెప్పినను కూడ) ఒకవేళ అవి దైవ స్వప్నమే అయినచో అవి రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం సత్యతతకు నిదర్శనముగా నిలుస్తాయి. వారికి విరుద్ధముగా నిలువవు. కనుక స్వప్నము పవిత్ర ఖుర్ఆన్ లేదా రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం నిర్ణయము, సున్నత్‌నకు విరుద్ధముగా యున్నచో రద్దు చేయబడును. ఎందుకనగా పవిత్ర ఖుర్ఆన్‌కు విరుద్ధముగా యున్న ఏ స్వప్నము సత్యము కాజాలదు, సరియైన హదీసుకు విరుద్ధముగా ఏ స్వప్నము సత్యము కాజాలదు. (అల్ ఫజల్ 25 నవంబర్ 1958, పుట 3, సంపుటి 12/47, సంఖ్య 272)

ఏదేని విషయంలో స్వప్నములను పునాదిగా చేసుకోవడం, అది సత్కార్యమే అయినప్పటికీ. మరియు తమను తాము శక్తిని మించి ప్రమాదములో పడవేయుట సరియైన విషయము కాదు. తప్పు మాత్రమే కాదు, అసమంజస కార్యమగును. కొన్ని సార్లు పాపమగును. కాని అల్లాహ్ తఆలా ఎవరినైన ఎన్నుకోదలచినచో వారితో ప్రత్యేకంగా వ్యవహరించును. వారు సామాన్య ప్రజలలోని వారు కారు. వారిని ఒక సామాన్య వ్యక్తితో పోల్చరాదు.

ఈ సంఘటనతో ఒకరికి హ్రజత్ మసీహ్ మౌవూద్ (అ) ఆరు మాసముల వరకు ఉపవాసములుండిరను ఆలోచన రావచ్చును. దీని గురించి స్పష్టము చేయదలచినదేమనగా ఒకటి వారిని దేవుడు ప్రవక్తృత్వ స్థానమున నిలుపదలచెను. దీని గురించి స్వయముగా హ్రజత్ మసీహ్ మౌవూద్ (అ) చెప్పినదేమిటి ? మనకు ఉపదేశించినదేమిటో నేను ప్రస్తావింతును. వారిట్లనిరి.“ ఒకసారి ఏమి జరిగినదనగా ఒక పావనుడు, కాంతి వంతమైన రూపురేఖలతో నీ స్వప్నంలో కనిపించి దైవ తేజస్సును పొందుటకు కొన్ని ఉపవాసాలు ఉండుట అనునది ప్రవక్తల సాంప్రదాయంలోని భాగం అని తెలిపిరి. అనగా నన్ను ప్రవక్తల సాంప్రదాయంను అనుసరించ మని సూచించడం జరిగినది. అందువలనే నేను కొన్ని ఉపవాసాలు క్రమం తప్పకుండ ఉండుటకు నిర్ణయించుకొంటిని, ఈ ఉపవాసముల వలన ఈ కాలంలో నాపై మధురమైన స్వప్నంల ద్వారం తెరుచుకొను అద్భుతమును చూసితిని. ఆ తరువాత అల్లాహ్ తాలా స్వప్నంల, దైవవాణిల ఒక పరంపరను ప్రారంభించెను. ఆ తరువాత ఏ ఏ సంఘటణలు జరిగినవో వాటిని గూర్చి వివరిస్తూ వారు (అ) మరల ఇలా తెల్పిరి. “అంత కాలం నేను ఉపవాస దీక్షను కొనసాగించినందుకు నాపై రకరకాల దైవ స్వప్నంలు తెరుచుకుని అద్భుతాన్ని చూపాయి.” గుర్తుంచుకోవలసిన విషయం ఇది. “ కాని ప్రతి ఒక్కరిని ఈ విధముగానే ఆచరించమని నేను సలహా ఇవ్వడంలేదు. నేను కూడ అలా నా ఇష్ట ప్రకారం చేయలేదు, గుర్తుంచుకోవలసినది ఏమనగా! నేను స్పష్టమైన దైవ స్వప్నం ద్వారా అల్లాహ్ తఆలాతో సమాచారము పొంది శారీరక కఠినత్వము అలవర్చుకొనుటలో భాగంగా ఎనిమిది లేదా తొమ్మిది నెలల వరకు ఉపవాసములున్నాను. ఆకలి, దాహమును చవి చూచితిని. అనంతరం ఈ పద్ధతిని సదా ఆచిరించకుండా వీడితిని.” వారికి దేవుడు ఈ స్థాయి అనుగ్రహించవలసి యుండెను. అందుకే అనుమితినిచ్చెను. తరువాత వారు దీనినెన్నడు కూడ పాటించలేదు. అప్పుడప్పుడు ఉపవాసములు యుండేవానిని. ఇలా చేయకూడదని నేను ఇతరులకు, నన్ను నమ్మేవారికి కూడ చెప్పితిని.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై చేయు మరో ఆరోపణ ఏమనగా వారొచ్చి ఒక జమాఅత్ స్థాపించి అశాంతిని సృష్టించిరి, వారి వాక్యము ప్రకారము ముస్లిములలో 73వ వర్గమును ఏర్పాటు చేసిరి. విభేదమును దూరము చేయవలసిన తరుణంలో తిరిగి క్రొత్త వర్గమును ఏర్పాటు చేసిరి. ఇలా ఒక నూతన వర్గమును సృష్టించి చాలా భేదభావాలను ఏర్పర్చిరి. సందేశహరుల అవతరణ సమయంలో ఇటువంటి మాటలు తలెత్తునను విషయమును గుర్తుంచుకోవలెను. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఇవే ఆరోపణలు చేయబడినవి. సోదరున్ని సోదరునితో దూరము చేసిరి, మాలో పరస్పరము ఎడబాటు, వర్గములు, శత్రుత్వములను సృష్టించిరి. వాస్తవానికి పీడన స్థితి వారిలో పూర్వము నుండే యుండెను. అదే స్థితి నేటి ముస్లిములదిగా యున్నది. ఇప్పటికి పీడన స్థితి గలదు. పీడన స్థితిని దూరము చేయుటకు సందేశహరున్ని దేవుడు పంపును. ఒకే హస్తముపై ఏకమై వీరు ఐక్యమగుటకు ప్రయత్నింతురు. కనుక విశ్వసించేవారు శాంతిలో చేరుదురు, ఏకమగుదురు, పీడనముల నుండి విముక్తి పొందుదురు. ఇతరులు అనగా వ్యతిరేకులు పీడనములలో చిక్కుకొందురు. మనకు వ్యతిరేకంగా ఇష్టమొచ్చినంత వ్యతిరేకతను ఏకమై వహించినను వీరు పరస్పరం కూడ విడిపోయి యున్నారు. ఒక్కటిగా లేరు, పరస్పరం కూడ జగడమాడుదురు. ఇమామ్‌ను వీరు నమ్మనంత వరకు ఇలాగే జరుగుచుండును. మనలను వారు వారి ఇష్టానుసారముగా ముస్లిములుగా లేదా ముస్లిమేతరులుగా భావించినను అల్లాహ్ తఆలా చెప్పిన భావము ప్రకారము, ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పిన భావము ప్రకారము మనము స్వచ్ఛమైన ముస్లిములము. ఈ పేరును ఉచ్చరించుటకు ఎవరు ఆపలేరు.

ఈ పీడనముల స్థితిని సూచించుచు హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లు ప్రస్తావించిరి. “ఒక మిత్రుడు ఇట్లు తెలిపెను. హనఫీయుల మస్జిద్‌లో ఒక అహ్లె హదీస్ వారితో కలిసి నమాజ్ చదువుచుండెను. అత్తహియ్యాత్‌లో అతడు తషహ్హుద్ సమయమున వ్రేలు లేపెను. అతను వ్రేలు లేపిన వెంటనే వెనుక నమాజ్ చదువుచున్న వారందరు అతనిపై ఎగబడి హరామీ హరామీ అని అరవడం మొదలు పెట్టిరి. హనఫీయుల ఒక విశ్వాసమేమనగా తషహ్హుద్ సమయమున వారు వ్రేలు లేపరు. నమాజ్ చదువుచున్నామని వారు చూడలేదు, నమాజ్ వీడుట ఎంత నేరమో ఆలోచించలేదు. నమాజ్ విడిచి అతని వ్రేలునే చూచుచుండిరి. నమాజ్ వీడి అతన్ని దూషించడం మొదలు పెట్టిరి. అనంతరం అతన్ని దండించడం ప్రారంభించిరి. హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ఈ పీడనము హ్రజత్ మసీహ్ మౌవూద్ (అ) రాక ముందు నుండే యుండెను. మసీహ్ మౌవూద్ (అ) వచ్చి సంస్కరించిరి. వారిట్లనిరి.” గాయపర్చువాడే పీడనకర్త యగును. (గాయపర్చువాడు సీడన కర్తయా? లేదా గాయపడు వాడు పీడనకర్తయా? అని ఇచట ప్రశ్నించడం జరుగుతుంది.) ఒక వైద్యుడు ఉన్నాడు. తన పరికరాలతో వైద్యం చేయుచున్నాడు. ( రెండు రకాల వ్యక్తులు ఉందురు, ఒకరు దౌర్జన్యం చేసి గాయం చేయువారు, మరొకరు వైద్యుడు వైద్యం కొరకు గాయం చేయువారు.) ఒక వ్యక్తికి జ్వరం వచ్చినది. అతని నోరు చేదుగా ఉండును. వైద్యులు అతనికి ఔషదములు ఇచ్చెదరు. దౌర్జన్యం వలన నోరు చేదుగావించబడనదని ఎవరు ఊహించరు. ఒకవేళ వైద్యుడు కఫము తొలిగించనిచో శరీరమంతయు చెడిపోవును. కఫము తీసివేయడం వలన అభ్యంతరం ఎందుకు? ఒకవేళ ఏవరిదైన వెముక విరిగినచో ఆ గాయంను శస్త్రము ప్రకారం శుభ్రపరిచి దానిపై మంట మందు ఔషదములు చల్లనిచో ఆ గాయం ఎలా మానిపోవును, రోగి ఎలా ఆరోగ్యవంతుడగును. అలా కానిచో అతని ఆరోగ్యము ప్రమాదములో పడిపోవును. ఈ విధానం వలన ఒక వైద్యున్ని ఏవిధముగా మనము దోషిగా భావించెదము. ( ఒకవేళ వైద్యుడు ఏవరికైన భాదను కల్గించినచో అది కేవలం వైద్యం కోసమే భాద కల్గించును) మరల వారు ఇలా తెల్పిరి, ఒక వ్యక్తి ఇదే వర్గపోరు గురించి గతములోనే ఇంత పీడనము వ్యాపించి యుండగా మీరొచ్చి వర్గపోరు మరింత పెంచినారని వారిని ప్రశ్నించగా వారిట్లనిరి. సరే పాలను భద్రపరచుటకు పెరుగుతో కలిపి పెడతారా? లేదా విడిగా పెడతారా ? (పాలను భద్రపరచుటకు పెరుగు నుండి దూరముగా పెట్టెదరు. లేనిచో ఏదేని చుక్కలు పడి పాలు చెడిపోయె ప్రమాదముండును.) కావున పెరుగుతో పాలు ఒక్క క్షణం కూడ కలసి ఉండలేవు. కనుక చెడిపోయిన సంస్థ నుండి మంచి సంస్థను విడిగా యుంచవలసిన అవసరముండెను. (స్థాపించిన లేదా విడిగా చేసిన ఈ సంస్థ ఒక అవతారుని సంస్థ. చెడిపోయిన వారితో దీనిని విడగొట్టుట అనివార్యము.) ఎలాగైతే రోగి నుండి జాగ్రత్త పడనిచో ఆరోగ్యముగా యున్న వ్యక్తి కూడ వ్యాధికి గురగును. ఇలాగే ఆధ్యాత్మిక వ్యాధుల నుండి అవతారుని సంస్థను విడిగా యుంచుట దేవుని ఆచారము. అందువలనే జనాజ, వివాహం, నమాజ్ మొ॥నవి అన్ని వేరుగా ఉండవలెయును. మహిళలకు ఉపదేశించుచు మరల వారు ఇట్లు తెల్పరి; “ అధికంగా మహిళలే భేదాభిప్రాయాలను కల్గి యుంటారు కావున నేను ప్రత్యేకించి వారికే ఉపదేశించుచున్నాను. ఏ విధముగానైతే ఒక రోగితో సహవాసం చేయడం వలన ఆరోగ్యవంతుని జీవితం ప్రమాదంలో పడుతుందో, అదే విధమైన పరిస్థితి మీ అహ్మదీయేతరులతో సంబంధాలు కొనసాగించడం వలన ఏర్పడుతుందని గుర్తుంచుకొనుము. అనేక మంది మహిళలు ఫలనా వారు మా సోదరులు లేదా సోదరీమణులు వారిని మేము ఎలా విడిచిపెట్టవలెను అని ప్రశ్నించెదరు.” హ్రజత్ ముస్లెహ్ మౌవూద్ (ర) ఇలా తెల్పుచుండిరి, నేను నిజాన్ని తెలుపుచున్నాను, ఒకవేళ భూకంపం వచ్చినచో లేదా మంటలు అంటుకున్నచో ఏ ఒక్కరు కూడ సోదరి, సోదరుల గూర్చి ఆలోచించకుండా వారిని ప్రక్కకు నెట్టి తనను తాను కాపాడుకొనుటకు ప్రయత్నించెదరు. అలాంటప్పుడు మరి ధార్మిక విషయంలో మీరు ఎందుకు ఇలా ఆలోచించుచున్నారు, వాస్తవానికి ఇవి తమ సుఖ:మును కోరుకొను మనస్తత్వపు ఆలోచనలు, ( వీటిని అర్ధం చేసుకున్నచో, లేదా ఏదేని కష్టమును ఎదుర్కొన్నచో ఎందుకు వేరుగావించబడాలి అని ఆలోచించరు. మాలో ఈ భేదము ఎందుకు? కష్టాలలో ఈ ప్రశ్నలు తలెత్తవు, ఎందుకనగా మీరు ఈ విషయాన్ని అర్ధం చేసుకోలేరు, నేటికి ధార్మిక విలువలను మీరు అర్ధం చేసుకోలేదు, అందుకే ఈ విధమైన సుఖ:పరమైన ఆలోచనలు వచ్చుచుండును.

కష్టాల కడలిలో ఉన్నచో ఈ విధమైన ఆలోచనలే రావు) ఒకవేళ అల్లాహ్ తాలా ఒక యమదూతను పంపి నేను వాస్తవానికి మీ సోదరుని లేదా సోదరి ఆత్మను తీసుకొని పోవుటకు వచ్చినాను కాని వారిపై నీకు అమితమైన ప్రేమ ఉన్నందున వారికి బదులు నేను నిన్ను తీసుకవెళ్ళుచున్నాను అని తెలిపినచో ఏ మహిళ దీనిని స్వీకరించును.( ఈ విషయాన్ని ఏనాడు స్వీకరించదు). అల్లాహ్ తఆలా ఇట్లనెను. يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا قُوْٓا اَنْفُسَكُمْ وَاَهْلِيْكُمْ نَارًا (అత్తహ్రీం: 7) అనగా తమను తమ కుటుంబమును అగ్ని నుండి రక్షించుము. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)ను అనుసరించు వారిలో ఏ మహిళ వివాహమైన అహ్మదియేతరునితో జరిగినచో భర్త వలన ఆమె నిశ్చయముగా అహ్మదియ్యత్ నుండి దూరమగును లేదా దూరము కానిచో కుమిలి కుమిలి నశించును. (ఎందుకనగా గృహములో ఆమెతో కఠినముగా వ్యవహరించబడును.) ధార్మిక భేదము వలన తమ బంధువులతో దూరంగా ఉంచెదరు, (నేటి రోజులలో ఈ విధముగానే జరుగుచున్నది) ఇది ఒక అగ్ని, స్వయంగా ఎవరైన మహిళ తమ కూతురిని అగ్నికి ఆహుతిని చేయునా? కేవలం కొంత కాలపు పరిచయం కోసం ఆలా అగ్నికి ఆహుతి చేయడం భావ్యంకాదు. (మహిళతో ప్రసంగం, అన్వారుల్ ఉలూమ్, సంపుటి11, పుట 518-519)

అహ్మదీయులు ఇతరులతో వివాహ సంబంధములు కుదుర్చుకోకపోవడం ఆరోపించవలసిన విషయం కాదు, తమను తాము రక్షించుకోవడమే. ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చు ప్రయత్నమే. కాని ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చు స్ఫూర్తి గల వ్యక్తికి మాత్రమే ఈ ఆలోచన కలుగును. ఇందులో అహ్మదీ అమ్మాయిలను వీడి అహ్మదియేతర అమ్మాయిలను వివాహమాడే అబ్బాయిలు కూడ ఇందులో యున్నారు. కావున తమను తాము అహ్మదీయులనబడినప్పుడు, స్వచ్ఛమైన అహ్మదీయులైనచో కేవలము తమ స్వంత కోరికలను మాత్రమే చూడకూడదు. వివాహ వయసునకు చేరినచో అహ్మదీ అమ్మాయిలను వివాహమాడుము. తమ ప్రాపంచిక కోరికలపై తమ భావితరాలకు, ధర్మమునకు ప్రాధాన్యతనివ్వుము. యదార్థమేమనగా అమ్మాయిలు మాత్రమే ఇతరులను వివాహం చేసుకున్నందుకు తరాలు నాశనం కావు, అబ్బాయిలు కూడ ఇతరులను వివాహం చేసుకున్నందుకు కూడ తరాలు నాశనమగును. సమాజ ఒత్తిడి లేదా బంధుత్వ ఒత్తిడి వలన అహ్మదీ కాకూడదు, ధర్మమును అర్థము చేసుకొని అహ్మదీ అగుటకు ప్రయత్నించవలెను. అహ్మదీ అబ్బాయిలు బయట వివాహములు చేసుకొన్నచో అహ్మదీ అమ్మాయిలు ఎక్కడికి పోవలెను. కావున అబ్బాయిలు కూడ గ్రహించవలసిన అవసరమున్నది. నేడు ఇటువైపు ధోరణి చాలా మళ్లినది. ఇప్పుడు కూడ ఈ విషయములో జాగ్రత్త వహించనిచో మున్ముందు ఈ ధోరణి మరింత పెరుగును. అల్లాహ్ తఆలా ప్రత్యేక అనుగ్రహము యున్నచో తప్ప తరువాతి తరంలో అహ్మదియ్యత్ మిగలదు.

నేను అహ్మదీయేతరులతో వివాహం చేసుకొనుటకు అధికంగా సముఖత చూపించే అహ్మదీ యువకులకు తెల్పునది ఏమనగా, మీరు అహ్మదీ యువతుల హక్కులను నెరవేర్చుము, ఒకవేళ ఏదేని తప్పని పరిస్థితులలో అహ్మదీయేతరులలో వివాహం చేసుకోదలచినప్పుడు ఒక యువకుడిని అహ్మదీయునిగా తయారుచేసి, ఆపై స్వచ్ఛమైన అహ్మదీయునిగా తీర్చిదిద్ది, అహ్మదీ యువతి వివాహం అతనితో జరిపించుము. దీని ద్వారా మీకు అహ్మదియ్యత్ ప్రచారం చేయుటవైపు శ్రద్ద కల్గును, మరియు అహ్మదీ యువతులతో వివాహం చేసుకొనుటకు ఆసక్తి పెరుగును.

మొత్తమునకు అహ్మదీ యువతుల వివాహంలో సమస్యలు గలవు, ఇవి అనాధిగా వస్తున్న సమస్యలు, ఈ విషయంను గూర్చి హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర) ఒకచోట ఇలా ప్రస్తావించిరి, " ఈ రోజు నేను మీ ముందు అహ్మదీ, అహ్మదీయేతరుల వివాహంను గూర్చి ప్రస్తావించ దలుచుకున్నాను. ఈ విషయంలోనే సమానత్వపు సమస్య తలెత్తును, మన జమాఅత్‌లో వివాహ సంబంధ సమస్యలు తలెత్తునని నాకు ముందు నుండే తెలుసు. కాని ఈ 9 నెలలో చాలా కష్టాలను, ఆటంకాలను నేను తెలుసుకున్నాను. (ఈ 9 నెలలు అనగా వారు 1914లో ఖలీఫాగా ఎన్నికైన 9 నెలల తరువాత జల్సా సాలాన జరిగినది, అందులో వారు (ర) మహిళలను ఉద్దేశించి ప్రసంగించిరి.) ఈ విషయంలో మన జమాఅత్ సభ్యులకు చాలా కష్టాలు ఎదురవుతున్నాయని వారి ఉత్తరాల ద్వార తెలుస్తున్నది. నేడు కూడ ఇదే పరిస్థితి కనిపించుచున్నది. ఈ కష్టాలు కొనసాగుచున్నవి. కాని ఈ కష్టాలను మనము దూరం చేసుకొనుటకు ప్రయత్నించవలెను. మరల వారు (ర) ఇలా తెల్పిరి, అహ్మదీ అమ్మాయిల, అబ్బాయిల పేర్లు ఒక రిజిస్టరులో నమోదు చేయాలని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) సూచించిరి. ఒక వ్యక్తి సూచన మేరకు వారు ఈ రిజిస్టరు తెరిపించిరి. మన జమాఅత్ వేరే అయినందున ఇతరులలో వివాహ సంబంధములు చేసుకోకూడదని మీరు తెలిపిరి. కనుక వివాహములలో కఠిన ఇబ్బందులు ఎదురగుచున్నవి. ఇప్పుడేమి చేయగలమని అతడు వేడుకొనెను. వివాహములు కాని అమ్మాయిల, అబ్బాయిల పేర్లు ఒక రిజిస్టరులో నమోదు చేయవలెను. తద్వారా వివాహ సంబంధములలో సౌలభ్యము ఏర్పడును. హుజూర్ గారితో వివాహం గూర్చి వేడుకొనినప్పుడు ఆ రిజిస్టర్ నుండి వివరములు సేకరించి వారి వివాహం జరిపించగలరు, ఎందుకనగా జమాఅత్ సభ్యులు ఎవరు కూడ మీ మాటను తిరస్కరించరని కూడ సలహా ఇచ్చెను. కొందరు ఏదైన ఉద్దేశమును దృష్టిలో ఉంచుకొని ఇలా ప్రతిపాదనలు చేయుచుందురు. ఇలాంటి వారు చివరికి చిక్కులలో పడెదరు. ( కొందరు ఏదైన అంశంను తెలుపునప్పుడు తమ సమస్యలను కూడ వివరించెదరు,కాని వారి తెలుపు విషయంలో కొంత వరకు వారి వ్యక్తిగతమైన విషయాలు కూడ ఉండును, అందువలనే వారు చిక్కులలో చిక్కెదరు,) ఆ వ్యక్తి మనస్సులో కూడ సదుద్దేశం లేనట్లుగా తెలుస్తుంది. ఆ రోజులలోనే ఒక స్వచ్ఛమైన వ్యక్తి వివాహం చేసుకొనుటకు నిశ్చయించుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని సంప్రదించెను, హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర) మరల ఇలా తెల్పిరి. ఈ ప్రతిపాదన చేసిన వ్యక్తికి కూడ ఒక కూతురుండెను. ఆ వివాహ సంబంధము రాగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఆ వ్యక్తి ఇంటికి వివాహ సంబంధము పంపించిరి. కాని అతడు నమ్మశక్యం కాని సాకు తెలిపి వివాహ సంబంధమును నిరాకరించెను. అమ్మాయి వివాహము ఎక్కడో అహ్మదీయేతరులలో చేయించెను. హజ్రత్ గారికి ఈ విషయము తెలియగా నేటి నుండి నేను వివాహ సంబంధములలో జోక్యము కల్పించుకోనని. ఇలా ఆ ప్రతిపాదన అసంపూర్తిగా మిగిలిపోయెను. కాని అప్పుడు ఆ విషయము జారీ అయినచో నేడు అహ్మదీయులకు కలుగుచున్న ఇబ్బంది కలుగకపోయేది.

( బర్కాతే ఖిలాఫత్, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 2, పుట 209)

ఒక్కొక్కసారి ప్రవక్త ముందట చేయబడిన ఒక అవిధేయత జమాఅత్ కొరకు ఆపదగా మారును. అహ్మదీయేతరులలో వివాహం చేసిన కొన్ని రోజులకే వారి తప్పిదము వారికి తెలసి వచ్చును. అంతేగాకా పెద్ద పెద్ద సమస్యలు ఎదురైనప్పుడు వాటి ప్రభావం కూడ తెలసి వచ్చును. మేము తీసుకున్న నిర్ణయానికి ఫలితము అనుభవించుతున్నాము అని నేడు కూడ చాలా మంది అమ్మాయిలు, అబ్బాయిలు వారి తల్లిదండ్రులు లేఖలు వ్రాస్తుంటారు. కొందరు అహ్మదియ్యత్‌కు దూరం కాగా, మరికొందరు వారి అత్తమామల లేదా భర్తల నిబంధనల మెరకు తల్లి దండ్రులతో, బందువులతో కలుసుకోలేక పోవుచున్నారు. మరి కొందరు వారి అమ్మాయిలు, అబ్బాయిలు ఇష్టపడిన కూడ కేవలం వారిలో గల గర్వం వలన మంచి మంచి అహ్మదీ సంబంధాలను తిరస్కరించారు. వాస్తవానికి కొన్ని సార్లు నేను కూడ సంబంధము కుదుర్చుకొమ్మని చెప్పినాను. కాని గర్వము వలన నిరాకరించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మాటను నిరాకరించిన వారుండగా నా మాటను నిరాకరించుట పెద్ద విషయమేమి కాదు. కాని ఇటువంటి వ్యక్తుల ఫలితము చాలా భయంకరముగా యుండును. జర్మనిలో ఇలాంటి సంఘటనయే ఒకటి చోటు చేసుకున్నది. తల్లిదండ్రులు కుతూరు ఇష్టానికి భిన్నంగా వివాహం జరిపించిరి. లేదా ఆ అమ్మాయి పట్టుదల వలన ఆ అమ్మాయినే హతమార్చిరి, నేడు వారు జైలులో ఉన్నారు. కావున అహ్మదీ అమ్మాయిలు, అబ్బాయిలు వివాహమాడదలచినచో వారి తల్లిదండ్రులు మొండితనము చూపరాదు. కుటుంబ, గర్వముల వలయములో పడకూడదు.

వివాహము గురించి మరో విషయమును స్పష్టము చేయవలసియున్నది. అనగా వివాహములో అమ్మాయి ఇష్టమును కూడ దృష్టియందుంచుకోవలెను, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అమ్మాయి ఇష్టమును చేర్చుటను ఇష్టపడిరి. కాని సంరక్షకుని ఇష్టము లేకుండా వివాహము జరపకూడదను నియమమును ఇస్లాం విధించెను.

హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర) ఇలా తెల్పిరి, అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ను అవతరింపజేసెను. వాస్తవానికి కూడ వారు అల్లాహ్ తాలా నుండే పంపబడినవారు. మన శాసనం తెలుపునది ఏమనగా, (అనగా ఇస్లామీయ శాసనము) కొన్ని విషయములలో శాసనము మినహాయింపు ఇచ్చెను. కేవలం అమ్మాయి ఇష్టమును చూచి సంరక్షకుని అనుమతి లేనిదే వివాహము జరుపుట శాసనమునకు విరుద్ధమని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తెలిపిరి. ఒకవేళ సంరక్షకుని అనుమతి లేకుండా వివాహం జరిగినచో ఆ వివాహం చెల్లనేరదు. అసంపూర్తిగా యుండును. అందుకే మనము ఇలాంటి వారికి నచ్చజెప్ప వలెను, ఒకవేళ వారు విననిచో వారి నుండి పూర్తిగా దూరం ఉండవలెను.

ఇలాంటి విషయాలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలంలో కూడ సంభవించినవి, అందులో ఒకటి ఏమనగా, ఒక యువతి ఒక వ్యక్తిని వివాహం చేసుకొనుటకు సముఖతను తెల్పెను. కాని ఆ యువతి తల్లి దండ్రులు తిరస్కరించిరి. వారిద్దరు ఖాదియాన్‌కు సమీపంలో గల గ్రామమునకు వెళ్ళి ఒక మౌల్వీతో వివాహం జరిపించుకొనిరి. వారిద్దరి వివాహం జరిగినట్లు అందరికి తెలిసిపోయినది. ఆ తరువాత వారు ఖాదియాన్‌కు వచ్చిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి ఈ విషయం తెలియడంతో వారిద్దరిని ఖాదియాన్ నుండి బహిష్కరించిరి. కేవలం అమ్మాయి ఇష్టాన్ని దృష్టి యందుంచుకొని సంరక్షకున్ని అనుమతి లేకుండా వివాహం చేసుకోవడం ఇస్లామీయ శాసనంనకు విరుద్ధమైన చర్యఅని తెల్పిరి.

అచట కూడ అమ్మాయి ఆ వ్యక్తితోనే వివాహం చేసుకుంటానని తన ఇష్టమును వ్యక్త పర్చినప్పటికి సంరక్షుణి అనుమతి లేకుండా వివాహం చేసుకున్నందుకు హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారివురిని ఖాదియాన్ నుండి పంపివేసిరి. ఈ విధముగా ఆ వివాహం కూడ (హ(జ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర) గారి కాలంలో ఈ విషయంను పోలిన ఒక జంట వివాహం చేసుకొనిరి) సమంజసమైనది కాదు. ఈ విషయాన్నే అబ్బాయి తల్లికి చెప్పడం జరిగినది. ( అబ్బాయి తల్లి రెండవ ఖలీఫాగారి వద్దకు వచ్చి అమ్మాయి పెళ్ళికి సిద్ధముగా ఉన్నందువలనే నా కొడుకు పెళ్ళి చేసుకున్నాడు, ఇందులో వచ్చిన నష్టం ఏమిటని ప్రశ్నించ సాగినది) అందుకు హుజూర్ గారు నీ కుమారుడికి సంబంధము దొరకుతుందని నీవు అమ్మాయి ఇష్టముతోనే వివాహం చేసుకున్నాడని, ఇందుకొరకు సంరక్షకుణి అనుమతి కావలసిన అవసరం ఎందుకని అంటున్నావు, నీకు కుమార్తెలు గలరు, వారి వివాహంలు జరిగినవి, ఒకవేళ వారి కూతుర్లు కూడ ఇలాగే ఎవరో ఒకరితో వెళ్ళిపోతే బాగుంటుందా?”

( సేకరణ: ఖుత్బాతే మహమూద్ సంపుటి 18, పుట 175-176)

ఇంతకు ముందు తెలిపినట్లు కేవలం గర్వము వలన వివాహ సంబంధమును తిరస్కరించుచు తల్లిదండ్రులు అనవసరముగా, హత్యల వరకు చేరు విధముగా మొండిగా వ్యవహరించకూడదు. స్వయముగా ఇంటి నుండి వెళ్ళి న్యాయస్థానములకు చేరి లేదా ఒక మౌల్వీ వద్దకు వెళ్ళి వివాహము చేసుకొనుట, నికాహ్ చదివించుకొను అనుమతి కూడ అమ్మాయిలకు ఇస్లాం ఇవ్వదు. విధిలేని స్థితులు యున్నచో అమ్మాయిలు కూడ వర్తమాన ఖలీఫాకు వ్రాయవచ్చును. స్థితిగతులను బట్టి సరియైన నిర్ణయము అతడు చేయును. ధర్మమునకు ప్రాపచికముపై ప్రాధాన్యతినిచ్చు సూత్రమును పాటించినచో, అబ్బాయిలు కూడ పాటించనచో అల్లాహ్ తఆలా కూడ అనుగ్రహించును.

ఒక ఖుత్బాలో హ(జ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) దైవ ప్రస్తావన, అల్లాహ్ తఆలాతో సంబంధము ఏర్పరచుకొనుట, అతనితో ప్రేమ కొరకు అల్లాహ్ తఆలా లక్షణములను గమనించవలెనని, ఆయా లక్షణముల ద్వారా సంబంధమును పెంచుకోవలెనని తెలుపుచుండిరి. అప్పుడే అల్లాహ్ తఆలా ప్రేమ సరియైన భావము తెలియును. ఇహలోకములో కూడ ఎవరిని ప్రేమింతురో వారితో సాన్నిహిత్యమును పెంచుకొనుట ఒక ప్రాథమిక సూత్రము. కనీస ఇష్టము, సంబంధము బహిర్గతమగుటకు అతని చిత్ర పటము లేదా చిత్రము ముందుండవలెను. ఈ విషయమును తెలుపుచు వారిట్లనిరి. ప్రేమించడం కొరకు ఒకరి ఉనికి లేదా అతని ఫోటో ప్రేమించే వారి ముందు ఉండడం తప్పనిసరి. (ఇది క్రొత్త విషయము కాదు. నేటి కాలములో వివాహ సంబంధము కొరకు చిత్రము పంపవలెనని అందురు.) వివాహము చేసుకొను ముందు ముఖము చూడమని ఇస్లాం తెలిపెను. ఎక్కడైతే ముఖము చూడుటకు కష్టమగునో ఆచట ఫోటో ( నేడు ఈ విధానమునే నడుచు కొనేవారు) ఇప్పుడు కూడ చూడవచ్చును. హ(జ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర) మరల ఇలా తెల్పిరి. నా వివాహ సమయంలో నేను చిన్న వయస్సులో ఉంటిని, హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు డాక్టర్ రషీదొద్దిన్ గారికి అమ్మాయి ఫోటో పంపించమని లేఖ వ్రాసిరి, అందుకు వారు ఫోటో పంపించిరి. హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఆ ఫోటోను నాకు చూపించిరి, అప్పుడు నేను ఆ అమ్మాయి నాకు నచ్చినదని తెలుపగా హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అచటనే నా వివాహం జరిపించిరి. అందుకే చూడకుండ ప్రేమ కల్గవలెనన్నచో ఎలా కల్గుతుంది, ఇది కూడ దేవుడు మన ముందు దర్శనమిచ్చినట్లే ఉండును. ( ఇప్పుడు అల్లాహ్ తాలా ప్రేమను గూర్చి చర్చించం జరుగుతుంది, అతని ప్రేమను ఎలా పొందవలెను, అల్లాహ్ తాలా ముందుకు ప్రత్యక్షము కావలెను)నీవు కన్నులు మూసుకొని దేవునిపై ప్రేమ కలుగవలెనని తలచినచో అతనిని చూడకుండ అది ఎలా సాధ్యమగును? హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయంను గూర్చి ఒక పద్యంను వ్రాసిరి, అందులో రెండు పంక్తులు:

అనగా ఎంతో కొంత కావలెను, ఒక వేళ ప్రియుడు కనిపించకున్నను కనీసం అలికిడైన చేయవలెను కదా!, అతని అందచెందాలు కనిపించకున్నను కనీసం ఒక ఆధారమైన ఉండాలి కదా!! ఇదియే దేవుని రూపం, (దేవుని రూపం ఎలా ఉండును? అతని లక్షణాలే అతని రూపురేఖలు.) పోషించువాడు, కరుణించువాడు, ప్రతిఫలం నిచ్చువాడు, న్యాయ నిర్ణయ దినంనకు అధిపతి, లోపాలను దాచిపెట్టువాడు, పవిత్రుడు, విశ్వాసుడు, శాంతిని చేకూర్చువాడు, భయపెట్టువాడు, ప్రకోపంను చూపించేవాడు ఇలాంటి అనేక లక్షణాలు దేవునికి గలవు. ఈ రూపు రేఖలనే మేదస్సులో చిత్రీకరించుకోవడం జరుగుతుంది. మనము క్రమం తప్పకుండా దేవుని గుణాలను పరిశీలించుచు వాటి అర్థంను మేదస్సులో పదిల పర్చుకొన్నచో దేవుని ఒక లక్షణం మన చెవిగా, మరో లక్షణం మన కన్నుగా, మరో లక్షణం మన హస్తముగా మరో లక్షణం మన హృదయ స్పందనగా మారుతుంది, ఇవి అన్నియు కలసి దేవుని ఒక సంపూర్ణమైన రూపం ఏర్పడుతుంది.”

( సేకరణ: అల్ ఫజల్ 18 జులై 1951, సంపుటి 5/39,పుట 5, సంఖ్య166)

కావున దేవుని ప్రేమను పొందుటకు ఆ లక్షణాలను ఊహించుకోవడం, వాటిని క్రమం తప్పకుండ వల్లెవేయడం వలన వాస్తవమైన దేవుని ప్రేమను పొందువారమగుదుము. అప్పుడే మానవుడు దేవుని అనుగ్రహంను పొందుటకు ప్రయత్నించును.

ఒక స్వచ్ఛమైన విశ్వాసి ధర్మము కొరకు పౌరుషం, ఉత్సాహం ప్రదర్శించవలెనను విషయంను ప్రస్తావించుచు హ(జ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర) ఒక చోట ఇలా తెల్పిరి: హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి నోటి వెంట నేను అధికంగా ఈ విషయంను విన్నాను, అంతేగాకా మనలో సజీవంగా ఉన్న వందల సంఖ్యలో గల వారి (అ) అనుచర వర్గము కూడ విని యుండవచ్చును. వారు తెల్పేవారు, కొందరి వ్యక్తిత్వం ఎలా ఉండుననగా వారి శరీరస్వభావం వలన లేదా సదుద్దేశం కల్గి యున్నప్పటికి కూడ, మంచి ఆలోచనలు ఉన్నాకూడ ఏదేని సరైన మార్గంను అవలంభించ లేకపోవుదురు. వారు (అ) ఇలా తెల్పిరి; ఒక వ్యక్తి ఉండేవాడు, అతను తన మిత్రుడితో తన కూతురు వివాహం కొరకు సంబంధము చూడమని చెప్పెను. కొన్ని రోజులు గడిచిన తరువాత అతని మిత్రుడు వచ్చెను, నేను నీ కూతురుకు తగిన సంబంధమును చూసానని తెలిపెను. అతను అబ్బాయి గూర్చిన వివరాలు తెలుపమనెను, అందుకు అతని మిత్రుడు అబ్బాయి చాలా మంచివాడు, చాలా నెమ్మదస్తుడని తెల్పెను, కూతురు తండ్రి ఇతర విశేషాలను కూడ తెలుపమని కోరగా, అతన గూర్చి నేను ఇంకా ఏమని తెలుపను, అతను చాలా నెమ్మదస్తుడని మళ్ళీ సమాధానం ఇచ్చెను, అందుకు సంతృప్తి చెందని తండ్రి మరేమైన సుగుణములు ఉన్నచో తెలుపమనగా ఇంతకు మించి నేను మరేమి సమాధానం ఇవ్వగలను విన్నవించుకొనెను, అందుకు అమ్మాయి తండ్రి కేవలం నెమ్మదస్తుడైనందునే వివాహం చేయదల్చినచో సరికాదు, ఎందుకనగా ఒకవేళ ఏవరైన రేపటి రోజు నా కూతురును ఎత్తుకపోయినచో ఇతని నెమ్మదితనం ఏమి చేయును, అందుకే ఈ సంబంధము మాకు నచ్చ లేదని సమాధానం ఇచ్చెను. అనగా కొందరు నెమ్మదిగానే ఉంటారు, వారిలో కొందరికి నిమ్మకు నీరెత్తనివారు కూడ ఉందురు. ధర్మముపట్ల పౌరుషం, ఉత్సాహం ఏ మాత్రం ఉండదు. ( ధర్మము విషయంలో కూడ పై విధముగానే ప్రవర్తించెదరు, చాలా సజ్జనులుగా కనిపించెదరు, ఏమైనను పట్టించుకోరు, ధార్మిక పౌరుషం ఏ మాత్రం ఉండదు, ధార్మిక కార్యకలాపాలలో ఏ మాత్రం ఆసక్తి కనబర్చరు) చూడడానికి వారు సజ్జనులుగా, విశ్వాసులుగా తప్పక కనిపించెదరు, కాని వారి ఈ నిర్లక్ష్య ధోరణి వారి వ్యక్తిగతానికి, జమాఅత్‌కు రెండింటికి నష్టాన్ని కల్గించును.

(సేకరణ: ఖుత్బాతే మహమూద్ సంపుటి 18, పుట 206)

అందువలనే మనము పౌరుషంను చూపించాలి, కొన్ని సందర్భాలలో కొందరు జమాఅత్ వ్యవస్థను గూర్చి చెడుగా మాట్లాడు తుంటారు, అలాంటి వారి మధ్య ఇలాంటి బద్ధకస్తులు కూర్చొని వారి దూషణలను వింటూఉ ంటారు, ఇది చాలా తప్పుడు పద్ధతి, కేవలం నిర్లక్ష్య వైకరి ఇక్కడ సమస్యకాదు, ఆ లాంటి వ్యక్తుల మధ్య కూర్చోవడం సిగ్గుమాలిన చర్య అవును. ఎక్కడెక్కడ ఇలాంటి అభ్యంతరాలు వ్యక్త పర్చెదరో ఆయా చోట్ల నుండి బయటకు వచ్చివేయాలి, ఒకవేళ ఇలాగే క్రమం తప్పకుండా అభ్యాంతరాలను కొనసాగించుతు ఏదైన పీడనమును సృష్టించుటకు ప్రయత్నించినచో అలాంటి వారిని గూర్చి జమాఅత్ వ్యవస్థకు లేదా ఖలీఫాగారికి తెలియ పర్చాలి. తద్వారా తగిన చర్యలు చేపట్టవచ్చును.

హ(జ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నకు వ్యతిరేకంగా ప్రజల హృదయాలలో ఎలా కోపము, కుట్రను నింపుటకు రెచ్చగొట్టేవారో అహ్మదీయేతర మౌల్వీలు ఒక సంఘటన ఇప్పుడు తెలిపెదను. ఎలా అబద్ధమాడేవారు, ఇప్పుడు కూడ అబద్ధమాడుచున్నారు. వారి (అ) పై ఎటువంటి నిందలు మోపుచున్నారు. హ(జ్రత్ మసీహ్ మౌవూద్ (అ)ను వీరు మంత్రగాడని అనేవారని హ(జ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) తెలిపిరి.

“ఒక మిత్రుడు ఇట్లు వినిపించినట్లు నాకు గుర్తున్నది. ఫిరోజ్‌పూర్ ప్రాంతములో ఒక మౌల్వీ అహ్మదీయుల పుస్తకములు చదవకూడదని, ఖాదియాన్‌కు వెళ్ళకూడదని ప్రసంగించు చుండెను. అంతేగాక తన మాటను బలపరచుటకు ఈ పచ్చి అసత్యుడు తన ఒక కల్పిత సంఘటన కూడ వినిపించెను. అది ఏమనగా ఒకసారి నేను ఖాదియాన్‌కు వెళ్ళినాను. నాతో పాటు ఒక భూస్వామి కూడ ఉండెను, మేము ఖాదియాన్‌లోని అతిథి గృహములో బసచేసితిమి, మిర్జాగారిని కలువవలెనని అక్కడి వారిని అడుగగా, కొద్ది సమయంలోనే మౌల్వి నూరొద్దిన్ గారు మా వద్దకు వచ్చిరి. చాలా కమనీయంగా మాతో మాట్లడసాగెను, మరికొంత సమయానికి మా కోసం ఒక వ్యక్తి హల్వా తీసుకవచ్చెను, ఇది మీ కోసమే వండించబడినదని మౌల్వి నూరొద్దిన్ గారు మాతో అనిరి. ఆ మౌల్వి మరల ఇలా ప్రసంగించు చుండెను: ఆ హల్వా మంత్రించ బడినదని నాకు ముందుగానే తెలుసును, అందువలనే నేను దాని రుచి కూడ చూడలేదు, కాని నా వెంట ఉన్న భూస్వామికి ఆ విషయం తెలియదు కావున అతడు ఆ హల్వాను ఆరగించాడు. నేను ఒక

సాకును చూపించి అచటి నుండి బయటపడితిని, మౌల్వి గారికి నేను హల్వా తినని విషయం అర్థం కాలేదు. హల్వా ఆరగించిన కొద్ది సమయానికే నాతో ఉన్న నా మిత్రుడు నాలో ఏదో ఆకర్షణ జనించుచున్నది కావున నేను బైఅత్ చేయదలచినాని నాతో తెలుపసాగెను. అనగా ఆ హల్వా అతనిపై ప్రభావం చూపినది. నేను తినలేదు కావున నాపై ఎలాంటి ప్రభావం పడలేదు, పైగా పరిసరాలు కూడ అంతగా నన్ను ప్రభావితం చేయలేదు. కొంత సమయం తదుపరి మిర్జా గారు తన రథంను సిద్దము చేయించి అందులో వారు స్వయంగా కూర్చొనిరి, మరియు మౌల్వి నూరొద్దిన్ గారిని కూడ కూర్చొబెట్టిరి, ఆ తరువాత నన్ను కూడ కూర్చొబెట్టిరి, (ఆ మౌల్వి మరల అసత్యమును తెలుపుచు ఇలా ప్రసంగించసాగెను) నాతో మాట్లాడం ప్రారంభించెను. నేను కూడ అనుభవం కొరకు తల ఊపుచు వినసాగిని, నేను హల్వా తిన్నాను అని ఊహించుకొని వారు చెప్పే ప్రతి విషయంను నమ్ముతున్నాని వారు భావించిరి, ప్రథమముగా మిర్జాగారు నేను ప్రవక్తనని తెలుపెను, ఆతరువాత నేను ముహమ్మద్ ప్రవక్త కన్న ఉత్తముడినని తెలుపెను (అపచారం, అపచారం) నేను దైవాన్ని అని తెలుపెను (అపచారం, అపచారం). ఈ మాటలన్ని విని అస్తగ్ఫిరుల్లాహ్ (దేవుడు క్షమించుగాకా) ఇదింతయు అసత్యమని అంటిని. అందుకు మిర్జాగారు మౌల్వి నూరొద్దిన్ గారిని ఆశ్చర్యముతో ఇతను హల్వా తినిపించలేదా? అని ప్రశ్నించెను. అందుకు మౌల్విగారు నేను తినిపించాను అని తెల్పిరి. కాని అల్లాహ్ తఆలా కూడ కొన్ని సార్లు సంఘటన స్థలంలోనే వారి అసత్యమును బహిర్గతపరచును. ఇక్కడ కూడ అదే సభలో ఇలాగే జరిగెను. ఒక అహ్మదియేతర న్యాయవాది కూడ అక్కడ ఉపస్థితులై యుండిరి. కాని వారు అహ్మదియేతరులైనను మంచి స్వభావము కలిగియుండిరి. వారు ఒకప్పుడు చికిత్స కొరకు ఇక్కడికి ఖలీఫా అవ్వల్ (రజి) వద్దకు వచ్చి యుండిరి. వారిట్లనిరి. నేను అహ్మదీ కాదని మీకు తెలుసు. కాని నేను స్వయముగా చికిత్స కొరకు అక్కడికి వెళ్లినాను. అక్కడ యున్నాను. మౌల్వి చెప్పిన విషయములన్నియు తప్పుల తడకే. రథం విషయం దేవుడికి తెలుసు నేటి వరకు అక్కడ ప్రయాణించుటకు ఒక గుర్రపు బండి కూడ లేదు. అంతేగాకా దేవుని అద్భుతమైన చర్య ఏమనగా నేటి వరకు ఇచట రథం కనిపించలేదు, హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ఇక్కడ మంత్రములున్నవని ప్రజలు ఇప్పటికి భావింతురు. దీనికి కారణమేమనగా ఈ జమాఅత్‌లోని చేరిన వారికి దెబ్బలు పడినట్లు, దూషించబడినట్లు, అవమానించబడినట్లు, ధన నష్టము వాటిల్లినట్లు వారు చూచెదరు. అయినను వీరు విశ్వసనీయత కలిగియుందురు. అహ్మదియ్యత్‌ను వీడరు, దెబ్బలు, దూషణలు, నష్టముల వలన వారు భయపడవలెనని వారు భావింతురు. కాని వీరిపై ఏమియును ప్రభావము చూపదు. ( సేకరణ: ఖుత్బాతే మహమూద్ సంపుటి 23, పుట 496-498) ఏదో మంత్రమున్నందు వల్లనే వీరు విశ్వాసముపై నిలకడగా యుందురు.

అల్లాహ్ తఆలా ఈ అసత్య మౌల్వీల నుండి కూడ సమాజమును రక్షించుగాక! సత్యమును గ్రహించు అనుగ్రహము ప్రజలకు కలిగించుగాక! మనము కూడ మన బాధ్యతలను అర్థము చేసుకొనే విధముగా అనుగ్రహించు గాక!

నమాజ్ తరువాత నేను రెండు జనాజ నమాజ్‌లను చదువించెదను. ఒకరు గౌ॥ సకీనా నాహీద్ తండ్రి కీ॥శే॥ ముహమ్మద్ దీన్ జమ్ము కశ్మీర్, మరియు గౌ॥ షేక్ ముహమ్మద్ షరీఫ్ గారి శ్రీమతి గారు, 90 సంవత్సరాల వయస్సులో ఏప్రిల్3 న ఇక్కడే పరమపదించిరి, "ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్" క్రీ॥శే॥ వారు వారి తండ్రి వలన అహ్మదియ్యత్‌ను పొందిరి. కశ్మీరులో వ్యతిరేకత ఉన్నప్పటి కూడ వీరు 16 సంవత్సరాల వయస్సులోనే బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరిరి. వివాహం తరువాత పఠాన్ కోట్‌లో నివాసం ఉండసాగిరి. హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర) మరియు హజ్రత్ ఉమ్ముల్ మోమినీన్ డెల్‌హౌజ్‌కు వెళ్ళుసమయంలో, తిరుగు వచ్చు సమయంలో వారివురికి అతిథి మర్యాదలు చేయు భాగ్యమును కూడ పొందేవారు. పాకిస్తన్ ఏర్పడిన తరువాత వీరు బదూహు ముల్‌హీ వలస వెళ్ళిరి, అచట చాలా కాలం వరకు మహిళల అధ్యక్షురాలుగా కూడ సేవలు చేయు భాగ్యమును పొందిరి. 1974లో వ్యతిరేకులు వారి గృహమును దోచుకొని , ఆ తరువాత తగలబెట్టిరి. అయిన కూడ వారు సహనంను ప్రదర్శించిరి. ఆ తరువాత వీరు యు.కే కు వలస వచ్చిరి. చాలా ఓర్పుతో పిల్లలకు ఖుర్‌ఆన్ నేర్పించు భాగ్యమును కూడ వీరు పొందిరి. జమాఅత్ వ్యవస్థతో, ఖిలాఫత్ వ్యవస్థతో వారికి చాలా అనుబంధం ఉండేది. వృద్ధాప్యంనకు చేరుకున్నను అప్పుడప్పుడు నన్ను కలుసుకొనుటకు వస్తూఉండేవారు. వారిలో చాలా స్వచ్ఛత ఉండేది. చాలా పుణ్యాత్మురాలు, నమాజ్‌లు సల్పుతూ, రోజాలు ఉండేపుణ్యమూర్తి, వీరు వసియ్యత్‌లో చేరినారు, వీరు కుటుంబ సభ్యులలో ముగ్గురు కుమార్తెలు, ముగ్గురు కుమారులు ఉండేవారు. అల్లాహ్ తాలా వారి స్థాయిని పెంచుగాకా.

రెండవ జనాజ నమాజ్ గౌ॥ షౌకత్ ఘనీ షహీద్ తండ్రి ఖాజీ అబ్దుల్ ఘనీ గారిది. వీరు స్వతంత్ర కశ్మీర్‌లోని నిదెరి నివాసులు, ప్రస్తుతం రబ్వాలో ఉంటున్నారు. వీరు పాకిస్థాన్ సైన్యంలో సైనికుడిగా గ్వాదర్ బులిచిస్థాన్ ప్రాంతములోని పిస్నిలో తీవ్రవాదులను అంతమొందించే ఆపరేషన్‌లో పాల్గొనగా ఎప్రిల్ 3, 2016న తీవ్రవాదుల ఆకస్మిక దాడుల వలన 21 సంవత్సరాల ఈ నవ యువకుడు తన దేశ రక్షణకై ప్రాణమును విడిచి వీరమరణమును పొందెను. (ఇన్నాలిల్లాహి వ ఇన్నాఇలైహి రాజీవూన్) అహ్మదీయులు దేశద్రోహులని మౌల్విలు అంటూ ఉంటారు. కాని వాస్తవానికి త్యాగాలు చేయువారు, ప్రాణాలను అర్పించువారు మాత్రము అహ్మదీయులే.

వీర మరణం పొందిన ఈ నవయువకుని వంశంలో అహ్మదియ్యత్ వారి ముత్తాత అయిన గౌ॥ ఖాజి ఫిరోజ్ దీన్ గారు రజియల్లాహ్ అనుహు తండ్రి గౌ॥ ఖాజి ఖైరొద్దిన్ గారి ద్వార వ్యాపించినది. వీరి ముత్తాత గారు గౌ॥ మహబూబ్ ఆలం గారితో స్వతంత్ర కశ్మీర్ నుండి ఖాదియాన్‌కు వెళ్ళి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి హస్తములపై బైఅత్ చేసి జమాఅత్ అహ్మదియ్యను స్వీకరించిరి. వీరి ముత్తాత గారైన ఫిరోజ్ దీన్ గారి వంశం గోయాలో ఒక మస్జిద్‌కు ఇమామ్‌గా కర్తవ్యంను నిర్వహించేవారు, వారి ప్రాంతములో చాలా పేరు ప్రఖ్యాతలు గడించినవారు,ఫిరోజ్‌దీన్ గారు బైఅత్ చేసిన తరువాత వారి కుటుంబికుల నుండి చాలా తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొన వలసి వచ్చినది. వారిని ఇంటి నుండి వెళ్ళగొట్టిన, వారికి ఆస్థులలో భాగం ఇవ్వకున్నను వారు అహ్మదియ్యత్‌పై స్థిరంగా యుండిరి. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారి వంశం చాలా స్వచ్ఛమైన వంశీయులుగా కొనసాగుతూ వచ్చిరి. ఖాజి ఫిరోజ్ ద్దిన్ గారికి ఆస్తమ వ్యాధి ఉండేది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సన్నిదిలో దు:ఆ కొరకు వేడుకొనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారు అల్లాహ్ తాలా స్వస్థత చేకూర్చునని తెల్పిరి. వారి (అ) దు:ఆ వలన అల్లాహ్ అనుగ్రహంతో వారికి గల తీవ్రమైన ఆస్తమ వ్యాధి నామరూపాలు లేకుండ పోయినది. పైగా వారు 80 సంవత్సరాలకు పైబడి జీవితంను గడిపిరి.

అమరుడి తండ్రిగారైన గౌ॥ అబ్దుల్ ఘని గారు తమ కుటుంబ సమేతంగా 2013లో కాశ్మీర్ నుండి రబ్వాకు నివాసం మార్చుకొనిరి. ఇచటే వారు స్థిర నివాసంను కూడ ఏర్పర్చుకొనిరి. అమరుడు స్వతంత్ర కశ్మీర్‌లోని నిదెరిలో 4 మే 1995లో జన్మించిరి. వీరు 10వ తరగతి వరకు విద్యను పూర్తి చేసిరి, సంవత్సరమున్నర కు పూర్వం సైన్యంలో ఒక సైనికునిగా చేరిరి. శిక్షణను పూర్తి చేసుకున్న వెంటనే ప్రస్తుతం ఉగ్రవాదులను హతమార్చే ఒక ఆపరేషన్ కొరకు గోదర్ సెక్టర్‌లోని బులిచిస్థాన్‌లో విధులు నిర్వహించుచుండిరి.రెండు, మూడు తేదీల మధ్య రాత్రివేళ వీరు వీరత్వం పొందిరి. వీరమరణం తరువాత వారి పార్థివ దేహాన్ని రోడ్డు మార్గమున కరాచి, లాహోర్ ఆ తరువాత రబ్వాకు తీసుకవచ్చిరి, ఇచట పూర్తి సైనిక లాంచనాలతో వారి అంత్యక్రియలు నిర్వహించబడ్డాయి. అమరుడు వసియ్యత్ వ్యవస్థలో కూడ సభ్యులు, అంతేగాకా వారు అనేక సుగుణాలకు నిలువెత్తు నిదర్శం, కలగొలుపు తనం, అతిథి మర్యాదలు, ఇతరులకు సహాయం అందించుటలో చాలా ముందుండేవారు. ప్రతి ఒక్కరికి సహాయం అందించుటకు ముందుండేవారు, క్రమబద్ధముగా నమాజ్‌లు సల్పేవారు, ఖిలాఫత్ పట్ల చాలా ఆసక్తి ఉండేది, సుదూర ప్రాంతాలలో విధులు నిర్వహించుచున్నప్పటికి ఫోన్ ద్వారా జుమ ప్రసంగం వినేవారు. అమరత్వం పొందుటకు రెండు రోజుల ముందే అన్ని రకాల చందాలను పూర్తిగా చెల్లించిరి. వారి స్వరం కూడ చాలా కమనీయమైనది. ఉద్యోగ నిర్వహణలో ఉన్న రోజులలోనే ఒక ఫంక్షన్‌లో చాలా మధురమైన స్వరంతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పద్యంను అహ్మదియేతరుల ముందు చదివి వినిపించెను. అచటకు చాలా మంది అహ్మదియేతరులు కూడ వచ్చిరి. వారందరు వారిని ప్రశంసించిరి. ఇంత మంచి మధురమైన పద్యంను మేము ఏనాడు వినలేదని కూడ తెల్పిరి. అంతేగాకా ఆ పద్యం ఎవరిదని కూడ ప్రశ్నించిరి. ఇతరులకు సహాయం చేయు లక్షణం కూడ వారిలో అధికంగా ఉండేది. ఉద్యోగ ప్రారంభంలో ఒకసారి వీరికి వరసగా నాలుగు నెలల అలవెన్స్ లభించగా ఆ సమయంలో వీరమరణం పొందిన ఒక సైనికుని కుటుంబం కొరకు బహుమానంగా ఇచ్చిరి, వాస్తవానికి తన కుటుంబంలో కూడ తను ఒక్కడే పోషించువాడు. వీరమరణం పొందు రాత్రి నా కుమారుడు మా పూర్వికులతో కలసి కూర్చున్నట్లు నేను స్వప్నంను చూసినానని వీరి తండ్రి గారు తెల్పిరి. ఆ స్వప్నంలో వారి ముఖము చాలా కాంతితో నిండి యున్నది, ఆ కాంతి వలన వారి ముఖము మా పూర్వికుల కన్న అధికమైన తేజస్సుతో వెలుగొందుచున్నది. రబ్వాలో నివాసం ఉంటున్న సమయంలో అనేక సేవా కార్యక్రమాలు చేసేవారు. వీరు కార్యదర్శిగా, ప్రధాన కార్యదర్శిగా మరోసారి మస్జిద్ సేవకులుగా సేవలు అందించిరి. ప్రస్తుతం వారు వివాహం చేసుకోలేదు, వీరి కుటుంబంలో తండ్రి అబ్దుల్ ఘని గారు, తల్లి ఫాతిమా గారు, ఇద్దరు సోదరులు, ఇద్దరు సోదరీమణులు ఉన్నారు అల్లాహ్ తాలా అమరుడిస్థాయిని వృద్ధి చేయునుగాకా! వారి కుటుంబ సభ్యులకు ఓర్పు, సహనంను అందించును గాకా! వీరు కూడ వసియ్యత్ వ్యవస్థలో సభ్యులు, జుమా తరువాత వీరిరువురి జనాజ నమాజ్ చదువించెదను .

**EDITOR**
SYED RASOOL NIYAZ
**SUB EDITOR:** MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

Title Code: PUNTEL00001
The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
Vol.1. Thursday 12 May 2016 Issue No.10

**MANAGER**
NAWAB AHMAD
Mobile. : (+91) 94170-20616
Tel : (+91)-1872-224757
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

(2 వ పేజి తరువాయి భాగం)

మన యజమాని రసూలె పాక్ సల్లం ఒక గుడారములో ప్రవేశించి తన సర్వాధికారి అయిన దేవుని ఎదుట ఇట్లు వేడుకొనిరి. ఓ దేవుడా! నేడు ఈ గణించదగ్గ సమూహము అంతమైనచో అనంతరం నీ పేరును ఉచ్ఛరించే వారెవరు భూమి పై యుండరు. అల్లాహ్ తఆలా ప్రకోపము ఉద్రేకించెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆలు ఆమోదించబడి ముస్లిములకు విజయము లభించెను.

ఇదే విధాముగా మక్కాలో ముస్లిములు తీవ్రముగా వ్యతిరేకించబడిరి. ఇద్దరు ఉమర్లు ముస్లిములను తీవ్రంగా వ్యతిరేకించుచుండిరి. వారు అల్లాహ్ తఆలాను ఇట్లు వేడుకొనిరి. ఓ అల్లాహ్ ఇద్దరి ఉమర్లలో ఒకరిని నాకు ప్రసాదించుము. అల్లాహ్ తఆలా వారి దుఆలను ఆమోదించుచు హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి)ను వారికి ప్రసాదించెను. హజ్రత్ ఉమర్ ఇస్లాంలో ప్రవేశించగానే మక్కా వ్యతిరేకులలో ఒక ఆందోళన మొదలైనది. అదే రోజు ముస్లిముల వ్యతిరేకతలో తగ్గుదల ఏర్పడినది. తద్వారా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులు గొళ్ళెం పెట్టిన గదులలో ప్రచారము చేసే బదులు బహిరంగంగా ప్రచారం చేయడం మొదలు పెట్టిరి.

ఆంహజ్రత్ సల్లం అరబ్ రాజులకు ప్రచార ఉత్తరములు వ్రాసిరి. ఈ సందర్భముగా సమయ భావము వలన దుఆతో సంబంధమ్ము వాటిలోని ఒక్క ఉత్తరమును ప్రస్తావించుట విశ్వాసమును బలపరచును. హుజూర్ ద్వారా హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హుజాఫా (రజి) ఈ ఉత్తరమును తీసుకొని కిస్రా రాజు ఆస్థానములోకి చేరిరి. కిస్రా ఆ ఉత్తరమును అనువాదకునికిచ్చి చదవి వినిపించమని ఆజ్ఞాపించెను. అనువాదకుడు ఆ ఉత్తరమును వినిపించగా కిస్రా కోపముతో ఆ ఉత్తరమును చింపి వేసి ఇట్లు ఆదేశించెను. ఈ ప్రవక్తృత్వ ప్రకటితుని వద్దకు ఒక ఉత్తరము వ్రాసి ఒక సైన్యాధికారి, ఒక సవార్‌ను పంపుము. ఉత్తరము అందగానే రాజు ఆస్థానములో హాజరు కావాలని ఆదేశము అందించుము.

కనుక కిస్రా ఆదేశమును తిరస్కరించినచో అతడు మిమ్ములను, మీ జాతిని సర్వనాశనము చేయును, మాతో రాగలరని ఆ దూతలు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలిపిరి. రేపు మీరు మరల నాతో భేటి కాగలరని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో అనిరి. వారు అల్లాహ్ తఆలాతో దుఆ చేసిరి. వైభవోపేతుడైన కిస్రా అహంకారమునకు శిక్షగా మేము అతనిపై అతని కుమారున్ని నియమించినామని అల్లాహ్ తఆలా వారికి సమాచారమందించెను. ఇటులపనే జరిగెను. ఈ సంఘటన రసూలె పాక్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యమును తెలుపనట్లే అల్లాహ్ తఆలా తన దాసుల దుఆలను వినునని స్పష్టము చేయును.

గౌ॥ శ్రో॥ సమయమును దృష్టిలో వుంచుకొని నేనిప్పుడు సయ్యద్నా నసూలె పాక్ సల్లం నిజమైన దాసుడు సయ్యద్నా హజ్రత్ ఇమామ్ మహ్దీ, మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆల ఆమోద రెండు సంఘటనలను ప్రస్తావింతును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సారి నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ రజి కుమారుడు అబ్దుర్రహీమ్ గారు తీవ్ర అనారోగ్యమునకు గురైనప్పుడు దుఆ చేయగా "దైవ నిర్ణయము మార్చరానిది, మృత్యువు తప్పదు" అని దైవవాణి అందినది. నవాబ్ గారు సర్వమును వీడి ఖాదియాన్ వచ్చుచున్నారు. వారి కుమారుడు మరణించినచో వారు విశ్వాసము కోల్పోయే అవకాశమున్నదనే ఆలోచన వారికి వచ్చెను. అందుకే వారు అల్లాహ్ తఆలా ఆస్థానములో ఇట్లు వేడుకొనిరి. ఓ నా దవుడా! నేను ఈ బాలుని అరోగ్యము కొరకు సిఫారసు చేయుచున్నాను. బదులుగా చాలా గట్టిగా --- అనగా నా అనుమతి లేనిదే ఎలా సిఫారసు చేయుచున్నావని దైవవాణి అందెను. ఇప్పుడు చూడండి! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంత గొప్ప వ్యక్తులు. 13 వందల సం॥ల నుండి ప్రపంచము వారి కొరకు నిరీక్షించెను. వారు సిఫారసు చేయగా అనుమతి లేనిదే సిఫారసు చేయుటకు మీరెవరని అల్లాహ్ తఆలా హెచ్చరించెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనేవారు. ఈ దైవవాణి అందగా నేను పడిపోయినాను, శరీరము వణకడం మొదలయ్యెను. నా ప్రాణము పోవుచుండెను. కాని ఈ స్థితి ఏర్పడినప్పుడు --- అన్నప్పుడు మేము సిఫారసునకు అనుమతి ఇచ్చుచున్నామని అల్లాహ్ తఆలా అనెను. తద్వారా వారు సిఫారసు చేయగా అబ్దుర్రహీమ్ ఖాన్ ఆరోగ్యవంతులైరి.

ఇదే విధముగా హుజూర్ ఇట్లనిరి. హైద్రాబాద్ నివాసి అయిన అబ్దుల్ కరీమ్ నామము గల బాలుడు మా పాఠశాలలో విద్యార్థి. దైవ నిర్ణయము వలన అతన్ని పిచ్చి కుక్క కరిచెను. చికిత్స కొరకు మేము అతన్ని కసోలి పంపితిమి. కొన్ని రోజుల వరకు అతడు కసోలిలో చికిత్స పొందెను. తరువాత ఖాదియాన్ తిరిగి వచ్చెను. కొన్ని రోజుల తరువాత పిచ్చి కుక్క కరిసినందుకు వెలువడే పిచ్చితనపు లక్షణములు బహిర్గతం కావడం మొదలైనవి. నీరుతో భయపడడం మొదలు పెట్టెను. స్థితి భయంకరంగా మారినది. అప్పుడు స్వదేశము నుండి దూరమున్న అతని కొరకు నాలో తీవ్ర వ్యాకులత మొదలయ్యెను. దుఆ కొరకు ఒక ప్రత్యేక దృష్టి కలిగెను. ఆ వ్యక్తి కొన్ని గంటలలోనే మరణించునని ప్రతి ఒక్కరు భావించుచుండెను. విధి లేక అతన్ని బోర్డింగ్ నుండి తీసి బయట విడిగా ఒక గృహములో ఇతరుల కంటే దూరముగా జాగ్రత్తగా వుంచబడెను. కసోలి ఆంగ్ల వైద్యులకు ఒక టెలిగ్రామ్ పంపబడెను. ఈ స్థితిలో ఇతని కొరకు ఏదైనా చికిత్స యున్నదా అని విచారించబడెను. అక్కడి నుండి టెలిగ్రామ్ ద్వారా ఇట్లు సమాధానము వచ్చెను. "నథింగ్ కేన్ బి డన్ అబౌట్ అబ్దుల్ కరీం" అనగా ఈ స్థితిలో అతనికి ఎలాంటి చికిత్స చేయలేము. కాని ఆ నిరుపేద, దూర ప్రాంత వాసి కొరకు నా హృదయములో చాలా శ్రద్ధ కలిగినది. ఇతడు చనిపోయినచో చాలా పెద్ద ఎత్తున శత్రువులు అవహేళన చేయుదురని నా మిత్రులు కూడ అతని కొరకు దుఆలు చేయాలని చాలా పట్టు పట్టిరి. అప్పుడు నా హృదయము అతని కొరకు తీవ్ర బాధ, వ్యాకులతకు గురయ్యెను. అసాధారణ శ్రద్ధ ఏర్పడినది. అది తన ప్రయత్నముతో కలుగలేదు. కేవలం అల్లాహ్ తఆలా తరపున ఏర్పడినది. ఇది ఏర్పడినచో అల్లాహ్ తఆలా అనుమతితో అది ప్రభావము చూపును. దానితో మృత్యువు కూడ జీవించే అవకాశముండును. సారాంశమేమనగా అతని కొరకు అల్లాహ్ ఆమోద స్థితి ఏర్పడినది. ఆ శ్రద్ధ ఉన్నత స్థితికి చేరినప్పుడు ఆ మృతునిలో జీవించే లక్షణములు మొదలైనవి. ఒకప్పుడు అతడు నీరుతో భయపడుచుండెను. వెలుతురుతో దూరము పారిపోవుచుండెను. ఒక్క సారిగా ఆరోగ్యము మెరుగు పడడం మొదలయ్యెను. నిర్భయముగా నీరు త్రాగి, నీటితో వజూ చేసుకొని నమాజ్ కూడ చదివెను. రాత్రంతా నిద్ర పోయెను. భయపడే, పశువు స్థితి దూరమయ్యెను. చివరకు కొన్ని రోజులలో అతడు ఆరోగ్యవంతుడయ్యెను. అతనిలో బహిర్గతమైన పిచ్చితనము అతన్ని చంపుటకు కాక అల్లాహ్ తఆలా సంకేతము బహిర్గతమగుటకేనని నా హృదయములో వెంటనే ఆలోచన వేయబడెను. ఒకరిని పిచ్చి కుక్క కరిచిన తరువాత పిచ్చితనపు లక్షణములు బహిర్గతమైనచో బ్రతికిన సంఘటన లేదని అనుభవజ్ఞులు అభిప్రాయపడుచున్నారు.

నేను నా మిత్రులకు తెలుపునదేమనగా బాగుగా గుర్తుంచుకొనుము. హృదయపూర్వకముగా వినుము. హృదయములో భద్రపరచుకొనుము. అల్లాహ్ తఆలా తన అంతిమ పుస్తకము పవిత్ర ఖుర్‌ఆన్‌లో తన ఉనికి, దైవ ఏకత్వమును గట్టి నిదర్శనములతో, నిరూపించెను. ఒక గొప్ప ఉనికి, కాంతి గలదు. ఆ శక్తివంతమైన ఉనికి శక్తులు, విచిత్రములను చూచి కూడ అతని ఉనికిలో సందేహములు, అనుమానాలను వ్యక్తపరచు దురదృష్టవంతులని నిజముగా గుర్తుంచుకొనుము. అల్లాహ్ తఆలా తన శక్తివంతమైన ఉనికి, విధేయతార్థత గల ఉనికి సాక్ష్యము గురించియే ఇట్లనెను. --- (ఇబ్రాహీమ్) భూమ్యాకాశములను పుట్టించితిని అల్లాహ్ తఆలా ఉనికిలో కూడ అనుమాను కలుగవచ్చునా ?

( హఖీఖతుల్ వహీ పుట 46,47)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar, at Fazle-Umar Printing Press Qadian, Harchowal Road, Qadian
Distt: Gurdaspur-143516, Punjab, India. And published at office of the Weekly Badar Moh-Ahmadiyya, Harchowal Road P.o:Qadian Distt:Gsp-143516, Punjab.India.Editor: Syed Rasool Niyaz